AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 258 | శనివారం 25, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




## రేవంత్ మార్క్‌గా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



### ఆ రోజు కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశం

జూన్ 2వ తేదీ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సమాయత్తమైంది. అందులో భాగంగా ఆ రోజు పలు కీలక నిర్ణయాలను ఈ సర్కార్ ప్రకటిం చనుందని తెలుస్తుంది. రాష్ట్ర అధికార గీతంగా జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం విడుదల చేయనుంది. అలాగే ప్రభుత్వ అధికారిక చిహ్నం తోపాటు తెలంగాణ తల్లి రూపాన్ని సైతం ఆవిష్కరించనుంది. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సైతం ఈ ప్రభుత్వం ఘనంగా సన్మానించనుంది. అందుకోసం జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది.

వార్త 2లో



## కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

ఢిల్లీ లిక్కర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై శుక్రవారం ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ బెయిల్ పిటిషన్లపై ఈడీ కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. మరోవైపు సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్లపై ఈ నెల 27న కౌంటర్ దాఖలు చేస్తామని సీబీఐ తెలిపింది. జూన్ 7న ఛార్జిషీటు దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు.

వార్త 2లో



## విధ్వంసమే కాంగ్రెస్ గ్యారంటీ : ప్రధాని మోదీ

ఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

లోక్‌సభ ఎన్నికల్లో ఓవైపు కాంగ్రెస్ విధ్వంస మోడల్‌కు మరోవైపు మోదీ గ్యారంటీలకు మధ్య జరుగుతున్న పోరాటంలో ప్రజలు ఏ పక్షం వహిస్తారో తేల్చుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ అదేపనిగా అసత్యాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ శుక్రవారం హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. హిమాచల్ ప్రదేశ్‌లో తాము అధికారంలోకి వస్తే తొలి క్యాబినెట్‌లోనే ఇది జరుగుతుంది..అది జరుగుతుందని కబుర్లు చెప్పారని కానీ ఏం జరగలేదని, మంత్రివర్గమే ధ్వంసమైందని ఎద్దేవా చేశారు. అధికారం కోసం పూటకో మాట చెప్పే కాంగ్రెస్‌ను విశ్వసించవద్దని ఆయన ప్రజలను కోరారు. అగ్రకులాల్లోనూ పేదలు ఉంటారని, వారికీ రిజర్వేషన్లు అవసరమని కాంగ్రెస్‌కు 60 ఏండ్లుగా తెలియలేదని దుయ్యబట్టారు.

ఈ కులాల గురించి కాంగ్రెస్ ఎన్నడూ ఆలోచించలేదని, మోదీ వచ్చిన తర్వాతే అగ్రవర్ణాల్లోని పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. దీంతో సమాజంలో అన్ని వర్గాలకూ అవకాశాలు దక్కుతున్నాయని అన్నారు.



## తెలంగాణ ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

వార్త 2లో

## టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా

14 అంతస్థులు కడితే తప్పేంటి
కాంగ్రెస్ రావడంతో నిలిచిపోయిన నిర్మాణాలు
కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీష్ రావు ఆగ్రహం

వార్త 2లో





## నిజాలు బయటపెడితే కేసులా

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కెటిఆర్
ఆర్టీసీ లోగోపై కేసులు పెట్టడంపై ఆగ్రహం

వార్త 2లో



మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## మోసపోతే గోస పడతాం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి
- నకిరేకల్ ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

వార్త 2లో



## ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం.. రంగంలోకి దిగిన 50 ఫైర్ ఇంజన్లు

వార్త 2లో

## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై కేసు నమోదు..

చేవెళ్ల:, అక్షిత ప్రతినిధి :

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. జీవన్‌రెడ్డి తన భూమిని కబ్జా చేశారని చేవెళ్ల పీఎస్‌లో దామోదర్‌రెడ్డి అనే వ్యక్తి శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎర్లపల్లిలో 20 ఎకరాల 20 గుంటల భూమిని 2022లో కొనుగోలు చేశానని బాధితుడు చెబుతున్నాడు.



## రాష్ట్రంలో రూ.4 వేల కోట్లు వసూలు

- ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు
- ఆ డబ్బును రాహుల్ గాంధీకి పంపిస్తున్నారు
- ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం అసాధ్యం
- ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

వార్త 5లో





వార్త 2లో

## సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

కాంగ్రెస్ హయాంలో పరాయి పాలన
ప్రతిదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే
మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

# కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

**విచారణకు సమయం కావాలన్న సిబిఐ**

**27 న కౌంటర్ దాఖలు చేస్తామని వెల్లడి**

**ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసిన ఈడీ**

**సోమవారం వాదనలు వింటామన్నఢిల్లీ హైకోర్టు**

**ఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

లిక్కర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై శుక్రవారం ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ బెయిల్ పిటిషన్లపై ఈడీ కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈడీ తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. మరోవైపు సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్లపై ఈ నెల 27న కౌంటర్ దాఖలు చేస్తామని సీబీఐ తెలిపింది. జూన్ 7న ఛార్జిషీటు దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు.

**వాదనలు సోమవారానికి వాయిదా**

ఈడీ కేసులో, కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్‌కు సంబంధించిన వివరాలు కవిత న్యాయవాదికి ఇవ్వాలని హైకోర్టు ఈడీని ఆదేశించింది. అనంతరం వాదనలను సోమవారానికి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ ట్రయల్ కోర్టు బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్‌ఏ సెక్షన్–19 ప్రకారం కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరఫు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై విచారణ సోమవారం నాడు జరగనుంది.

# తెలంగాణ ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి ::**

తెలంగాణ ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలయ్యింది. పాలిటెక్నిక్ డిప్లొమో విద్యార్థులు బీటెక్, బీఫార్మసీ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాలకు పొందడం కోసం ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. రెండు విడతల్లో ఈ ప్రవేశాల ప్రక్రియను నిర్వహించనున్నారు. తాజా షెడ్యూల్ ప్రకారం.. తొలి విడతలో జూన్ 8వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు అభ్యర్థులు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు జూన్ 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తారు. 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పిస్తారు. జూన్ 18న తొలి విడత సీట్లను కేటాయిస్తారు. జూలై 15వ తేదీ నుంచి తుది విడత ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుంది. జూలై 21న తుది విడత సీట్లను కేటాయిస్తారు. జూలై 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్పాట్ ఆడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించనున్నారు.

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం..

**రంగంలోకి దిగిన 50 ఫైర్ ఇంజన్లు**

**ఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

దేశరాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉత్తర ఢిల్లీలోని అలీపూర్ ప్రాంతంలో గల కార్నివాల్ బాంక్వెట్ హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో బా ంక్వెట్ హాల్ మొత్తం అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న అగ్రిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. కనీసం 50 ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ, ప్రాణాపాయం సంభవించలేదు. బాంక్వెట్ హాల్ మాత్రం పూర్తిగా కాలి బూడిదైపోయింది. ఈ బాంక్వెట్ హాల్ అలీపూర్‌లోని నరేలా రోడ్‌కి సమీపంలో ఉంటుంది. అలీపూర్ ప్రాంతంలో శుభకార్యాలకు ఈ హాల్ ప్రసిద్ధ గాంచింది.

# నిజాలు బయటపెడితే కేసులా

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**ఆర్టీసీ లోగోపై కేసులు పెట్టడంపై ఆగ్రహం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కానీ అధికార పార్టీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తే వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నా బంధువుకు రూ. 10 వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లు నకిలీ కథ అల్లారు. కేంద్ర హోం మంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను సీఎం పోస్టు చేశారు. మరి నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టరు అని కేటీఆర్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇకపోతే టీఎస్ ఆర్టీసీ కొత్త లోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా స్పందించారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా డీజీపీ రవి గుప్తా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్నవారిపై కేసులు ఎందుకు పెట్టలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆర్టీసీ కొత్త లోగో అంటూ ప్రచారం చేసిన ఎన్టీవీ, బిగ్ టీవీ చానెల్స్, వెలుగు దినపత్రికపై కేసులు ఎందుకు పెట్టలేదని అడిగారు. రాజకీయ పెద్దల మాటలు విని వేధిస్తే మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా

**14 అంతస్థులు కడితే తప్పేంటి**

**కాంగ్రెస్ రావడంతో నిలిచిపోయిన నిర్మాణాలు**

**కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీష్ రావు ఆగ్రహం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషంచిమ్మడం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు.ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు కనిపించడం లేదు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు.? నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి. అంతేగానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మోసపోతే గోస పడతాం

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి**

**నకిరేకల్ ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**నకిరేకల్, అక్షిత ప్రతినిధి**

మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్ధాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి : హరీశ్ రావు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, నిరుద్యోగులను మోసం చేసింది. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని మోసపూరిత హామీలిచ్చి గెలిచాక ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన సన్నాక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హామీలను అమలు చేయకుండా మొద్దనిద్రపోతున్న కాంగ్రెస్‌ను తట్టి లేపాలంటే ఆ పార్టీని ఓడగొట్టాలి. అధికారంలోకి వచ్చి ఆరు నెలలై ఒక్క జాబ్ నోటిఫికేషన్ లేదు. జాబ్ క్యాలెండర్ లేదు. 2 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేసేది ఇలాగేనా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 4 వేల భృతి, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు, అమ్మాయిలకు ఉచిత స్కూటీ.. ఒక్క హామీ అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు 4 డీఏలు పెండింగులో ఉన్నాయి. డీఏపై కేబినెట్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పిన రేవంత్ రెడ్డి మాటమీద నిలబడలేదని విమర్శించారు. ఉపాధ్యాయ్యులపై లాఠీ చార్జీ చేశారు. ఇంతకన్నా అమానుషం ఉంటుందా? అని సూటిగా ప్రశ్నించారు.

**సిగ్గులేకుండా రైతులను మోసం చేశారు**

నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పింది. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ప్రియాంక గాంధీ స్వయంగా చెప్పారు. కానీ అలాంటి హామీనే ఇవ్వలేదని అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలాడు తున్నారని మండిపడ్డారు. వడ్లకు 500 బోనస్ ఇస్తామని మీ మేనిఫెస్టోలో చెప్పి ఇప్పుడు సన్నవడ్లకే అని సిగ్గులేకుండా రైతులను మోసం చేశారని విమర్శించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడైన రాకేశ్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలన్నారు. హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా చేసేందు బీజేపీ కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. మన హైదరాబాద్ మనకే దక్కాలంటే అందరూ బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలన్నారు. ఖమ్మం జిల్లా విజ్ఞులు, మేధావులు, విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు రాకేశ్ రెడ్డికి ఓటు వేయండి. మీ తరపున ఆయన శాసన మండలిలో పోరాడతాడని హామీనిచ్చారు.

# ఇంజనీరింగ్ కాలేజీల అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

**జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల పక్రియ ప్రారంభం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసింది. మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల పక్రియ జరగనుంది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమైన ప్రవేశాల కమిటీ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు.. కౌన్సెలింగ్ పక్రియ ప్రారంభానికి ముందే ఎస్ఎస్‌సీ, ఇంటర్ మార్కుల మెమోలు, టీసీ, ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలని సూచించింది. మరింత సమాచారం కోసం టీజీఈఏపీసెట్ వెబ్‌సైట్‌ని సందర్శించాలని తెలిపింది. జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల పక్రియ ప్రారంభం. జూన్ 30 నుంచి మొదటి విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం. జులై 12న మొదటి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. జూలై 19 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్. జులై 24న ఇంజినీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు. జులై 30 నుంచి ఇంజినీరింగ్ తుది విడత కౌన్సెలింగ్. ఆగస్టు 5న తుది విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. ఇంటర్నల్ స్లైడింగ్ ఆన్‌లైన్‌లో కన్వీనర్ ద్వారా చేపట్టాలని నిర్ణయం. ఆగస్టు 12 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ పక్రియ. ఆగస్టు 16న ఇంటర్నల్ స్లైడింగ్ సీట్ల కేటాయింపు. ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని ప్రకటించింది.

# రేవంత్ మార్క్‌గా రాష్ట్ర ఆవిర్భావవేడుకలు

**ఆ రోజు కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జూన్ 2వ తేదీ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సమాయత్తమైంది. అందులో భాగంగా ఆ రోజు పలు కీలక నిర్ణయాలను ఈ సర్కార్ ప్రకటించనుందని తెలుస్తుంది. రాష్ట్ర అధికార గీతంగా జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం విడుదల చేయనుంది. అలాగే ప్రభుత్వ అధికారిక చిహ్నం తోపాటు తెలంగాణ తల్లి రూపాన్ని సైతం ఆవిష్కరించనుంది. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సైతం ఈ ప్రభుత్వం ఘనంగా సన్మానించనుంది. అందుకోసం జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. మరోవైపు రాష్ట్ర అధికారిక దినోత్సవం సందర్భంగా జయ జయ హే తెలంగాణ గీత రచయిత అందెశ్రీతోపాటు ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణితో సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల సమావేశమయ్యారు. రాష్ట్ర గీతం వీనుల విందుగా రూపొందించేందుకు వారికి సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేసినట్లు సమాచారం. ఇక గత కేసీఆర్ ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్రాన్ని టీఎస్‌గా మారిస్తే.. దానిని టీజీగా రేవంత్ రెడ్డి సర్కార్ తాజాగా సవరించింది. ఇది జూన్ 2వ తేదీ నుంచి అమల్లోకి తీసుకు రానుంది. అదీకాక.. గతేడాది చివరల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరింది. రేవంత్.. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న తొలి ఆవిర్భావ వేడుకలు. ఇందులో రేవంత్ రెడ్డి మార్క్ కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. కోడ్ నేపథ్యంలో వేడుకల కోసం తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించగా, అందుకు ఈసీ అంగీకారం తెలిపింది.

# సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

**కాంగ్రెస్ హయాంలో పరాయి పాలన**

**ప్రతిదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే**

**మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడులు చేసి అక్రమ కేసులు పెట్టినా తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.

# కోర్టు ఆదేశాలతో జీవన్ రెడ్డి మాల్ రీ ఓపెన్







**- 16న సీజ్ చేయడంతో హైకోర్టును ఆశ్రయించిన - మాజీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,**

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్, పట్టణంలోని ఆర్టీసీకి సంబంధించిన స్థలాన్ని లీజుకు తీసుకొని నిర్మించిన జీవన్ రెడ్డి మాల్, గత నెల 16న బకాయిలు చెల్లించలేని కారణంగా ఆర్టీసీ అధికారులు మాల్ ను సీజ్ చేశారు. అయితే జీవన్ రెడ్డి మాల్ సీజ్ విషయమై మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, హైకోర్టును ఆశ్రయించడంతో ఊరట లభించింది నేడు తిరిగి జీవన్ రెడ్డి మాల్ ను ఆర్మూర్ ఆర్టీసీ అధికారులు కోర్టు ఆదేశాల మేరకు మాల్ కు వచ్చి రీ ఓపెన్ చేశారు. ఆర్మూర్ ప్రాంత ప్రజలు మాల్ ను వినియోగించుకోగలరు.

## పట్టభద్రుల తమ ఓటు పరిశీలించుకోగలరు కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఖమ్మం - నల్గొండ - వరంగల్ ఉమ్మడి జిల్లాల శాసనమండలి ఉపఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేసుకున్న పట్టభద్రులు తమ ఓటు హక్కును పరిశీలించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పి. ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నమోదు చేసుకున్న పట్టభద్రుల ఓటు స్లిప్స్ అందించడం జరిగినదని, ఓటరు స్లిప్ అందని పట్టభద్రులులో తమ ఓటును పరిశీలించుకోవాలని ఆమె సూచించారు. ఈ వెబ్సైట్ లో పోలింగ్ కేంద్రం తదితర వివరాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం చేసి మొఖం చాటేసిన ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు నిరసన



**వరంగల్ అక్షిత బ్యూరో:**

ప్రేమించి మోసం చేశాడని బట్టల బజార్ లో ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన పాలకుర్తి కి చెందిన నర్లాపురం ఉమా.బట్టల బజార్ నీలా టెక్స్టైల్ భవన యజమాని పుల్లూరి గోవిందరాజ్ పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని మహిళా ఆరోపణ.మూడు సంవత్సరాలుగా కలిసి ఉండి రెండు సార్లు అబార్షన్ చేశాడని మహిళా ఆవేదన.నిన్న రాత్రి నుండి ప్రియుడి ఇంటి ముందు బైఠాయించడంతో తాళం వేసుకొని బయటికి వెళ్లిపోయిన గోవిందరాజ్ కుటుంబం.గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మహిళ, కలిసి ఉంటానని చెప్పి మళ్ళీ మోసం చేశారని మహిళా ఆవేదన వ్యంచేశారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలి,... కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం నర్సంపేట డివిజన్లోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ , ఖానాపూర్ ఐనయ్యపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో పిఏసీఎస్, ఎఫ్ పి ఓ, ఐకెపి ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా, కాంటా లో ఆలస్యం జరగొద్దని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక రైతులతో, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు మార్కెట్ యార్డ్ కు 50 శాతం ధాన్యం వచ్చిందని, వాటిని సేకరించి మిల్లులకు పంపించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. వర్షం కురిసినను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బాయిల్డ్ మెష్ కు ట్యాగ్ చేస్తూ 100% ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ ఎఫ్ ఎస్ రేవంత్ చంద్ర, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి , జిల్లా పౌర సరఫరాల అధికారి శివప్రసాద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం.

**పోలింగ్ కేంద్రాల్లో నిబద్ధతతో పనిచేయాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**




**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరగాలని ఆదిశగా మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 27 న జరిగే శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల తో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆదిశగా ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ రోజున చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించుకోవాలని అలాగే ఓటర్లు ఎక్కువగా ఎపిక్ కార్డులు వినియోగించుకునేలా చూడాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన 12 గుర్తింపు కార్డులు చూపి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేల చూడాలని సూచించారు. జిల్లాలో 71 కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిలోని 22 కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్నారని అట్టి చోట రెండు జంబో బాక్స్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేపట్టనున్నట్లు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతి అంశాన్ని పి.ఓ డైరీలో నమోదు అయ్యేలా చూడాలని అదేవిధంగా సీలింగ్ ప్రాసెస్ ను నిచితంగా పరిశీలన చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల కు 26న నియమించిన సిబ్బందితో కేంద్రాలకు వెళ్ళవలసి ఉంటుందని , ముఖ్యంగా ఎన్నికల్లో నియమించిన అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. తదుపరి మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు చేపట్టే విధివిధానాలు వివరించారు. ఈ శిక్షణాకార్యక్రమంలో నోడల్ అధికారి ఏ.డి.ఏ శ్రీధర్ రెడ్డి, ఎల్.డి.ఎం. బాపూజీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, మాస్టర్ ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకనే గెలిపించుకోవాలి


**-రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం**

**-హైదరాబాద్ పై కుట్రలు**

**-తెలంగాణా తో కేసీఆర్ ది పేగు బంధం**

**-పట్టభద్రులు ఆలోచించాలి**

**సత్తుపల్లి లో రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టభద్రుల ఓటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు , నామ**



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఎన్నికల ముందు అమలు కాని హామీలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చినకాంగ్రెస్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదనిఅటువంటి పార్టీని శాసన మండలిలో నిలదీయాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి దీవించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్టభద్రుల ఓటర్లకు పిలుపు నిచ్చారు.శుక్రవారం సత్తుపల్లిలో రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఏది ఏమైనా గెలుపు రాకేష్ రెడ్డి దేనని అన్నారు.ఈ సీటును మొదటినుంచి బీఆర్ఎస్ పార్టీని గెలుస్తూ వచ్చిందని గుర్తు చేశారు.మేధావులు విజ్ఞానవంతులుఉద్యోగులు నిరుద్యోగులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాకేష్ రెడ్డి ని గెలిపించడం ద్వారా మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ కళ్ళు తెరిపించాలని అన్నారు.నిరుద్యోగ భృతి మెగా డీఎస్సీ రెండు లక్షల ఉద్యోగాలు ఎటు పోయాయని అన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వని కాంగ్రెస్ను ఎన్నికల్లో తరిమికొట్టాలని అన్నారు రాకేష్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పని చేస్తారని చెప్పారు.హైదరాబాదును కేంద్రపాలిత ప్రాంతంగా చేయడంతో పాటు మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని తస్మాత్ జాగ్రత్త అని అన్నారు.హైదరాబాద్ తెలంగాణ ప్రజల హక్కు అని అన్నారు.కేసిఆర్ కు తెలంగాణతో ముడిపడి ఉన్న పేగు బంధమని పేర్కొన్నారు.కుట్రలు ఛేదించి తెలంగాణ హక్కులు సాధించాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఆనాడు కాంగ్రెస్ బీజేపీ వల్ల ఖమ్మం జిల్లా లోని ఏడు మండలాలను కోల్పోవటం జరిగిందని చెప్పారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పుట్టిన గడ్డకు సేవ చేసుకునేందుకు అమెరికాలో ఉన్నతమైన ఉద్యోగం వదులుకొని వచ్చిన రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు.

## పండుటాకుల యదిలో అవ్వకు బువ్వ




**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్, రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ,ఆర్మూర్ వారి ఆధ్వర్యములో ఆర్మూర్ పట్టణములోని జిరాయత్ నగర్ విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవ్వకు బువ్వ కార్యక్రమములో ప్రతి నెలలో భాగంగా పేదలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పునఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాదాపు 52 మంది పేదవృద్దులకు ఇవ్వడంజరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్, మాట్లాడుతూఅవ్వకు బువ్వ. కార్యక్రమం ద్వారా పేద వృద్దులకు తమవంతు సహకారం అందిస్తున్నామని, మానవ సేవయే మాధవ సేవ" అనే నినాదం యొక్క తాత్పర్యాన్ని గ్రహించి గత 10 సం,ల క్రితం పీజీ చదివిన విద్యావంతులం అందరం దాదాపు 18 గురు సభ్యులం కలిసి రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ ను ప్రారంభించి నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్నాము అని అన్నారు. త్వరలో సంస్థ తరపున మరిన్ని సేవా కార్యక్రమములు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్,ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపికృష్ణ పట్వారి, శ్రీకాంత్ కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వహక కార్యదర్శులు %సతీ% బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం,తులసి పట్వారి, సంయుక్త కార్యదర్శి మీరా శ్రావణ్ సభ్యులు ఖోడే శ్రీనివాస్,బండారి,నరేశ్,రాజేష్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

పోలీసు శాఖ వినూత్నంగా ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీస్ అనే విధానాన్ని పాటిస్తూ కోదాడ ట్రాఫిక్ ఏఎస్ఐ కొంగర వెంకటేశ్వర్లు ఆదర్శంగా నిలుస్తున్నారు. శుక్రవారం రంగా థియేటర్ సెంటర్లో విధుల్లో ఉన్న ఆయన మిట్ట మధ్యాహ్నం మండుటెండలో ఓ వృద్ధురాలు రహదారి దాటేందుకు ఇబ్బంది పడుతుండగా గమనించిన వెంకటేశ్వర్లు వృద్ధురాలిని చెయ్యి పట్టుకొని నడిపించుకుంటూ రోడ్డు దాటించారు ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం



**ఆర్మూర్', అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ లోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో శాఖ ఆధ్వర్యంలో మద్యం తో పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాలను వేలం పాట వేశారు. ఈ వేలం పాట లో పదిమంది పాల్గొనగా ధారావతు 48 వేల ఒక వంద, ఉండగా వేలం పాట లో 88 వేల 900 పాయలు జీఎస్టీ తో కలిపి ధర రావడం జరిగింది ఇట్టి రూపాయలను ప్రభుత్వ ఖజానాకు చాలన్ల ద్వారా జమ చేయడం జరిగింది. ఈ వేలం పాటలో ప్రొబిషన్ ఎక్సైజ్ అధికారి కె మల్లారెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె స్టీవెన్సన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు, అలాగే సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం- నల్గొండ - వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పిలుపునిచ్చారు. బ్యాలెట్ పేపర్ పై సీరియల్ నం 2 లో తీన్మార్ మల్లన్న పేరు ఎదురుగా వున్న గడిలో 1 నంబరు రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో అధికార బీఎర్ఏస్ తన అభ్యర్థి తన విద్యా సంస్థల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసి ఓటు వేయించుకొని గెలుపొందారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ తరపున పోరాడే గొంతుక తీన్మార్ మల్లన్న ను బరిలో నిలిపామని ఆయన ని ఘన విజయంతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లు కు పిలుపు నిచ్చారు.నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చే ప్రతినిధిగా మల్లన్న తన వాణి వినిపిస్తారని ఆయన అన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# యాభై ఏళ్ల హక్కుల పోరాటం



ప్రపంచంలోకెల్లా అతి పెద్ద కార్మిక సమ్మెలలో ఒకటైన అఖిల భారత రైల్వే సమ్మె మే 8న స్వర్ణోత్సవం జరుపుకున్నది. ఆ సమ్మెలో దాదాపు 20 లక్షల మంది ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. ఆ సందర్భంలో దేశానికి జీవనాడి అయిన రైలు పట్టాలు 20 రోజుల పాటు నిశ్చలంగా ఉన్నాయి. 1974 మే 8 నుంచి 28 వరకు జరిగిన సమ్మె%ౌ%పోరాట చరిత్రలో వర్గ చైతన్యానికి కొత్త పుటలను లిఖించింది. 15 లక్షల మంది ఉద్యోగులు, 5 లక్షల మంది క్యాజువల్ కార్మికులు చేసిన సమ్మె ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.బ్రిటీష్ పాలనలో రైల్వే ఉద్యోగులు నిరంతరం దోపిడీకి గురయ్యారు. దానికి వ్యతిరేకంగా సాగిన ఉజ్వల పోరాటాలు కూడా సామ్రాజ్యవాద వ్యతిరేకమైనవే. దుర్మార్గపు బ్రిటీష్ సామ్రాజ్యవాదం ఎప్పుడూ వీటిని అణచివేయడానికే ప్రయత్నించింది. 1946లో జరిగిన 31 రోజుల సుదీర్ఘ సమ్మెను అణిచివేసేందుకు శతవిధాలా ప్రయత్నించింది. విత్తిరాపల్లి లోని గోల్డెన్ రాక్ రైల్వే వర్క్‌షాప్ దగ్గర సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పులలో ఐదుగురు మరణించారు. మొదటి వేతన సంఘం సిఫారసులకు వ్యతిరేకంగా 1948లో దక్షిణ భారత రైల్వే లేబర్స్ యూనియన్ సమ్మెకు దిగింది. 1960, 1968, 1973 సంవత్సరాలలో కూడా సమ్మెలు జరిగాయి.

వలస రాజ్యాల వేతన విధానం ఏమాత్రం మారలేదు. మొదటి, ద్వితీయ, తృతీయ వేతన కమిషన్ల వల్ల ఉద్యోగులకు న్యాయం జరగలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, యుద్ధ కాల పరిస్థితుల కారణంగా ఉపాధి హక్కుల తిరస్కరణ%ౌ%వీటికి తోడు దేశంలో తీవ్రమైన అసమానతలు%ౌ%కార్మికులలో అసంతృప్తికి ఆజ్యం పోశాయి. పైగా పని గంటలు అనిశ్చితంగా వుండేవి. ఇంతలో సిఐటియు ఏర్పాటు కార్మిక ఐక్యతను బలపరిచింది. దేశంలో ఆందోళన వాతావరణం నెలకొంది. సిఐటియు మద్దతుతో సదరన్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ (డి.ఆర్.ఇ.యు) కార్మికుల సంక్షేమం కోసం చర్యలు చేపట్టింది. 1973 ఆగస్టులో ఆహార కొరత కారణంగా రైల్వే కార్మికులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగారు.సిఐటియు మద్దతుతో 'ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్' (ఎ.ఐ.ఆర్.ఎఫ్) అధ్యక్షుడిగా జార్జ్ ఫెర్నాండెజ్‌ను ఎన్నుకున్నారు. తదనంతరం, 1974 ఫిబ్రవరి 27న ఢిల్లీలో దాదాపు నూట ముప్పై రైల్వే కార్మిక, ఉద్యోగ సంఘాల సమావేశం జరిగింది. సమ్మె కమిటీ (రైల్వే మెన్స్ స్ట్రగుల్ నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ-ఎన్.సి.సి.ఆర్.ఎస్) ఏర్పాటు చేయబడింది. ఆ తర్వాత కార్మికుల హక్కుల కోసం 1974 మే 8 నుంచి సమ్మె చేయాలని నిర్ణయించారు. ఒకవైపు సమ్మె కమిటీతో రెండవ దశ చర్చలు జరగాల్సి వుంది. ఇంతలో జార్జ్ ఫెర్నాండెజ్‌తో సహా సమ్మె కమిటీ నాయకులను, కార్యకర్తలను, సమ్మెకు మద్దతిచ్చిన వారిని 'మీసా' కింద మే 2వ తేదీ ఉదయం, అరెస్టు చేయడం ద్వారా ఇందిరా గాంధీ ప్రభుత్వం దాడిని ప్రారంభించింది. సమ్మె చేస్తున్న వారిపైనే కాదు. వారి కుటుంబాలపై కూడా హింస జరిగింది. ఈ పోరాటంలో దేశవ్యాప్తంగా ఎంతో మంది అమరులయ్యారు. మదురై సిఐటియు కార్యకర్త ఒకరు రైలును ఆపే ప్రయత్నంలో మృతి చెందాడు. సమ్మెకు మద్దతుగా ఎర్నాకులం జంక్షన్ స్టేషన్‌లో ఎ.కె. గోపాలన్, సుశీలా గోపాలన్, ఎం.ఎం.లారెన్స్, కె.ఎన్.రవీంద్రనాథ్ తదితరుల ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. నాయకుల మూకుమ్మడి అరెస్టులు, ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని మే 28న సమ్మె విరమించాలని నిర్ణయించారు. సమ్మె తర్వాత పదోన్నతి లేకుండానే ఉద్యోగ విరమణ చేయాల్సిన వారికి (స్టేషన్ మాస్టర్ సహా) మూడు పదోన్నతులు లభించాయి. బోనస్ అందింది. క్యాజువల్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారు. వేతన విధానంలో గణనీయమైన మార్పు వచ్చింది. కుటుంబ, డిపెండెంట్ పెన్షన్ అందింది. రైల్వే ఉద్యోగులకు ఇప్పుడు అందుబాటులో ఉన్న అనేక అద్భుతమైన ప్రయోజనాలు 1974 సమ్మె తర్వాత అమలులోకి వచ్చినవే.నేడు నాలుగున్నర లక్షల ఖాళీలను భర్తీ చేయకుండా, పర్మినెంట్ ఉద్యోగాల ఊసెత్తకుండా, అప్రెంటిస్, కాంట్రాక్టు నియామకాలను ఉధృతం చేస్తూ%ౌ%దేశంలోకెల్లా అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన రైల్వేను సర్వనాశనం చేసే దిశగా మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 1974 రైల్వే సమ్మె స్ఫూర్తితో ఇటువంటి చర్యలకు వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయాలి.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

# ఎగిసిన భారత వాణిజ్య లోటు

### ఏప్రిల్ 19.1 బిలియన్ డాలర్లుగా నమోదు
### దిగుమతుల్లో 10% పెరుగుదల
### బంగారం భారీగా రాక
### ఎగుమతులు డీలా..

న్యూఢిల్లీ :

ప్రపంచ మార్కెట్‌లో భారత సరుకులకు డిమాండ్ తగ్గుతోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ బుధవారం తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. కాగా.. గడిచిన ఏప్రిల్‌లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్‌లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. "కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం." అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి.

#### పసిడి దిగుమతులు రెట్టింపు..

పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్‌లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్‌లో 16.46 బిలియన్లుగా నమోదయ్యాయి. బంగారం దిగుమతులు పెరగడం పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్‌తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బార్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు. ముఖ్యంగా అనిశ్చితులకు ప్రతిస్పందనగా ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయని తెలిపారు. మార్చితో ముగిసిన ఏడాదిలో భారత విదేశీ మారకం నిల్వల్లో బంగారం వాటా 8.15 శాతానికి చేరింది. సెప్టెంబర్‌లో పసిడి వాటా 7.37 శాతంగా ఉంది. కాగా.. ఏప్రిల్‌లో భారత సర్వీసు ఎగుమతులు 29.57 బిలియన్లుగా, దిగుమతులు 16.97 బిలియన్లుగా నమోదయ్యాయి. మార్చిలో సర్వీసు సెక్టార్ ఎగుమతులు 15.84 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దిగుమతులు 15.84 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి.



## లూబ్రికెంట్ స్క్రూ కంప్రెసర్ ఆవిష్కరణ



విజయవాడ అర్బన్:

ఈఎల్‌జీఐ నుండి పర్మనెంట్ ఆయిల్ లూబ్రికేటెడ్ స్క్రూ కంప్రెసర్స్ అందుబాటులోకి తీసుకువచ్చిన సంస్థ మార్కెటింగ్ హెడ్ మహేశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీ దారులలో ఒకటైన ఈ ఎల్ జీ ఐ ఎక్విప మెంట్ సంస్థ తమ ఈజీ సిరీస్ శ్రేణికి అప్ గ్రేడ్ చేస్తూ ఆయిల్ లూబ్రి కెంట్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్ పరిచయం చేసినట్లు తెలిపారు.అత్యాధునిక ఇజిపిఎం 15 శాతం వరకు మెరుగైన సామర్థ్య లాభాలను అందిస్తుందని తెలిపారు. ప్రతి కస్టమర్లకు 16 శాతం ఉచిత ఎయిర్ డెలివరీ అందిస్తుంది అని తెలిపారు.

## సోనీ బ్రావియా-2 విడుదల

విజయవాడ

(హైల్త్ యూనివర్సిటీ) :సోనీ కంపెనీ నుండి సరికొత్తగా బ్రావియా 2 సిరీస్ టివిని మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి ఎల్. ఈశ్వర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సోనీ షోరూమ్‌లో బ్రావియా టివిల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4కె అల్ట్రా హెచ్‌డి, ఎల్ఇడి డిస్‌ప్లే సాంకేతిక ఉందన్నారు. గేమింగ్ సెషన్స్ కూడా అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకంగా రూపొందించామన్నారు. బ్రావియా 2 సిరీస్ అద్భుతమైన వీక్షణ అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. బ్రావియా 2 సిరీస్ ఎస్-25 వేరియంట్ ఇది అసమానమైన గేమింగ్ సామర్థ్యాలను అందిస్తుందని తెలిపారు. వీటితో పాటు ఇతర ఫీచర్లు కూడా ఉన్నాయని తెలిపారు. సోనీ షోరూమ్‌లతో పాటు అన్ని ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.



## గృహ రుణాల్లో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వృద్ధి

IIFL FINANCE

విజయవాడ అర్బన్:

ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అసెస్ మేనేజ్‌మెంట్ ఇయర్‌లో 25 శాతం వృద్ధి సాధించినట్లు సంస్థ రీజనల్ హెడ్ కె.ఎం.ప్రకాష్ తెలిపారు. విజయవాడలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ వివరాలను తెలియచేశారు. 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.2,712 కోట్ల నుండి 2024 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.3317 కోట్లకు పెరిగిందని తెలిపారు. గృహ రుణాలను సులభతరంగా అందించడంలో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు. ఎప్పటికప్పుడు వినియోగదారులకు సమాచారం అందించడంతో పాటు సంస్థ వృద్ధి కార్యకలాపాలను కూడా తెలియచేస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరింత వృద్ధి సాధించేందుకు ఇప్పటి నుండే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## హైపర్‌లీప్ ఎఐ వేదిక ఏర్పాటు

హైదరాబాద్ :

ఏఐ ప్లాట్‌ఫారమ్ సొల్యూషన్‌ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని భారతదేశపు తొలి ఎంటర్‌ప్రైజ్ రెడీ ఎండ్-టు-ఎండ్ జనరేటివ్ ఎఐ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించినట్లు స్టార్టప్ సంస్థ అయినా హైపర్‌లీప్ ఎఐ తెలిపింది. వ్యాపారాలు ఎఐపై ఆధారపడే విధానంలో విప్లవాత్మక మార్పులు ఈ వైవిధ్యమైన ప్లాట్‌ఫారమ్ తీసుకురానుందని ఐఎస్‌బి గ్రాడ్యుయేట్ గోపి కృష్ణ లక్కేపురం తెలిపారు. ఎఐను సరళంగా, అందరికీ చేరువ చేయగలిగేలా చేయడం తన వ్యక్తిగత లక్ష్యమన్నారు. వ్యాపారాలు సమర్థత, ఆవిష్కరణలను చేయటానికి అత్యాధునిక జెన్ ఎఐని ఎలా అనుసంధానిస్తాయనే విషయంలో ఇది అత్యంత కీలకం కానుందన్నారు ఈ సంవత్సరం చివరి నాటికి వెయ్యి వ్యాపార సంస్థలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## తొట్టెల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిధి మల్లంపేట్ లోని. యస్.యం.ఎన్.ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం మల్లంపేట్ నాయకులు అరుణ్ కుమార్తె తొట్టెల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఎం. బాలరెడ్డి నాయకులు హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు..

## తీన్మార్ మల్లన్నకు సిపిఎస్ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు



**వరంగల్, అక్షిత బ్యూరో :**

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడినల్గొండ, వరంగల్,ఖమ్మం ఉమ్మడి జిల్లాల బాధ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో తీన్మార్ మల్లన్న పాల్గొని ఉద్యోగుల మద్దతు కోరారు.ఈ సందర్బంగా మల్లన్న మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సీ.పీ.ఎస్ విధానం రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుందని గుర్తు చేశారు,అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో తన వంతు సహాయ , సహకారాలు అందిస్తూ అతిత్వరలో సి.పి.ఎస్ విధానం రద్దుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు

ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికలలో అధికార పార్టీ మద్దతుతో శాసనమండలి సభ్యులుగా పోటీ చేస్తున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని రాష్ట్ర ఉపాధ్యక్షులు జిన్నా రపు బుచ్చన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లెక్కల వీరేశం ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ లు తెలియజేసారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ,ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్న వ్యక్తి మల్లన్న అని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులు మల్లన్నకు మొదటి ప్రాదాన్యత ఓటు వేసి మన పాత పెన్షన్ అమలుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దిల్షాద్, వరంగల్ అర్బన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు జనగాం జిల్లా అధ్యక్షులు లక్షమణమూర్తి పాల్గోన్నారుతదితరులు పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో ఆవిర్భావ వేడుకలు

### పకడ్బందీ ఏర్పాట్లపై సమీక్ష

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. ప్రజలు ఎండకు గురికాకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి, షామియానాలతో నీడ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర పారంతాలలో పారిశుద్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. నిరంతరా యంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని విధ్యుత్ శాఖకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు.డీజీపీ రవిగుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, ముఖ్య కార్యదర్శులు బి వెంకటేశం, జితేందర్, కార్యదర్శులు క్రిస్టినా జోంగ్తు, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్ రెడ్డి, టీఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, సీడీఎంఏ దివ్య, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమం తరావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# మ్యాన్ హెల్స్ రిపేర్ చేయకుండా సీసీ రోడ్డు నిర్మాణం పనులు...



### నాసికరకం పనులతో దుండిగల్ తాండా టూ లో 23 లక్ష్యలు రోడ్డుపాలు..



### మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్న అభివృద్ధి పనులు ఇంజనీర్ సెక్షన్ విభాగంలో అవగాహన లేని వర్క్ ఇన్స్పెక్టర్లు...

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి.,మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ అవగాహన రాహిత్యంతో దుండిగల్ మున్సిపాలిటీ లో అభివృద్ధి పనులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి,నూతన మున్సిపల్ చట్టం 2018 ప్రకారం సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలంటే మొదట పాడైన మ్యాన్ హెల్స్ నిర్మాణాం చేపట్టాల్సి ఉంటుంది అనంతరం మూడు లేయర్స్ తో కూడిన కంకర,డస్ట్ ఫీల్ చేసిన తర్వాత సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్న నిబంధన స్పష్టంగా ఉన్నా నిబంధనలను తుంగలో తొక్కుతూ నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి,



దుండిగల్ పురపాలక పరిది దుండిగల్ తండా టూ లో జగదాంబ టెంపుల్ నుండి ఎల్లమ్మ టెంపుల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులు 23 లక్షల వ్యయంతో ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉంది, కానీ కాంట్రాక్టర్ కాసులకు కక్కుర్తి పడి మ్యాన్ హెల్స్ సరిచేయకుండా సిసి రోడ్డు నిర్మాణం పనులు హడావుడిగా కొనసాగిస్తున్నాడు,మూడు మట్టి ఇటికలు అమర్చి దాని మీద మెన్ హెూల్స్ పెట్టడంతో ఎక్కడికక్కడ మెన్ హెూల్ మొత్తం. కుంగిపోయాయి అక్కడ వర్క్ ఇన్స్పెక్టర్లు సైడ్ దగ్గర ఉన్నట్టా లేనట్టా పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి లేక చేతివాటిలతో సరిపెడుతున్నట్లేనా..? సి సి రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్న అప్పుడు స్థానిక తండవాసులు ఒక ప్రక్కన ఏంటి ఇలా చేస్తున్నారు. ఇటువైపు స్థానిక. కౌన్సిలర్ చూడకపోవడం ఏమిటని విమర్శిస్తున్నారు తండావాసులు మెన్ హెూల్స్ సరి చేయకుండా రోడ్డు నిర్మాణం ఏమిటని అన్న కూడా హడావుడి చేస్తూ ఈ రకంగా నిర్మాణాలు చేశారు కాంట్రాక్టర్ పై విచారణ చేపట్టి. బిల్లులు ఆపాలి ఇంకా పురపాలక లో ఇలాంటి పనులు ఎక్కడ జరగకుండా చూడాలని తండా వాసులు కోరుతున్నారు..

# రాష్ట్రంలో రూ. 4 వేల కోట్లు వసూలు

### ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు

### ఆ డబ్బును రాహూల్ గాంధీకి పంపిస్తున్నారు

### ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం అసాధ్యం

### ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

గత ఆరు నెలలుగా తెలంగాణలో రూ. 4 వేల కోట్లు అక్రమంగా వసూలు చేసి, రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. పరకాలలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "సాక్షాత్తూ దేశ ప్రధానమంత్రే ఈ గడ్డ మీదకు వచ్చి ఈ ప్రభుత్వం డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని చెప్పాడంటే ఆలోచించండి. ప్రతీ ఒక్కరూ బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డికే ఓట్లు వేస్తామంటున్నారు. గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ ఏళ్లుగా టీచర్లకు జీతాలు చెల్లించడం లేదు. గతంలో కేసీఆర్ అన్యాయం చేసినందుకు ఇంటికి పంపించారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా డీఏలు చెల్లించలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా తమ హామీలు నిలబెట్టుకోలేదు. ఈటల రాజేందర్ అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హామీలు నిలబెట్టుకోలేనందుకు బుద్ధి చెప్పాలి. నిజాలు తెలుసుకుని ఓటును సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను." అని ఆయన వ్యాఖ్యానించారు. ఎత్తిన జెండా దించకుండా, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం పార్టీ కోసం జీవించిన వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అని ఈటల రాజేందర్ అన్నారు. "నల్గొండలో ఒక వ్యక్తి నడమంత్రపు సిరితో బీజేపీ ఎక్కడుంది అని అడిగాడు. 4 వ తేదీన తెలుస్తుందని చెప్పి వచ్చా. చాపకింద నీరులా తెలంగాణలో బీజేపీ పార్టీ బలం పుంజుకుంటోంది. చీమలు పుట్టలు పెడితే పాములు దూరినట్లు, మనమందరం కొట్లాడితే తెలంగాణ వచ్చింది. దీనిలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. ప్రశ్నించే గొంతు అంటూ మాట్లాడుతూ ఉంటారు ముఖ్యమంత్రి. కానీ ఇప్పుడు అధిష్టానం చేతిలో పిల్లిలా తయారయ్యారు. అధికార పార్టీలో ఉంటే ప్రశ్నించే అవకాశం ఉండదు. నేను పది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఎంతోమందితో భేటీలు, మీటింగులు నిర్వహించాను. అడ్వకేట్లతో, డాక్టర్లతో, నిరుద్యోగులతో, ఉపాధ్యాయులతో, ఉద్యోగులతో, అంగన్ వాడీలతో, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాలు జరిగాయి. వారందరూ ఎన్నో బాధలు చెప్పుకున్నారు. శాసన సభలో కొట్లాడడానికి మనపార్టీ వాళ్లున్నారు. అలాగే శాసన మండలిలో కూడా ఏవీఎన్ రెడ్డి గారితో పాటు ప్రేమేందర్ రెడ్డి కూడా కొట్లాడడానికి రెడీగా ఉన్నారు. గత రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో ఉన్నాం. ప్రజల పక్షాన నిలబడి కొట్లాడడానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ సిద్దంగా ఉంటుంది." అని ఈటల పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమని మాజీ మంత్రి బీజేపీ నేత ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో, పాలకుర్తి నియోజకవర్గం స్థాయి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఎన్నికల సందర్భంగా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఈటట మాట్లాడుతూ.. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమని అన్నారు. ఇంత తక్కువ కాలంలో ప్రజల చేత చీత్కరింపబడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని,ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకోవాలని నిరుపేదలు ఆస్తుల అమ్మి వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. నిరుపేదలకు వైద్యం ఖర్చులు పెట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు ఇస్తున్నారని అన్నారు.

## లాల్ -నీల్ జెండాల ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుదాం..యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దేశంలో నెలకొన్న మతోన్మాద,కుల అసమానతలను, ఆర్థిక అసమానతలను రూపు మారాలంటే ఎర్రజెండా, నీల్ జెండాల నాయకత్వంలో మార్క్సిజం – అంబేద్కర్ ఆలోచనా విధానంతో ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయటం ద్వారా బహుజన రాజ్యాధికారం సాధించాలని యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు.శుక్రవారం మిర్యాలగూడ మండలం మాసూమ్ నగర్ యాద్గగరిపల్లి యస్వన్ది గార్డెన్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జెండా ఆవిష్కరణ చేయగా క్లాస్ లకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి గారు ప్రిన్సిపాల్ గా వ్యవహారించారు.ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశంలో నూటికి 93 శాతమున్న బహుజనులు స్వతంత్ర భారతదేశంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని విధాలా అణిచివేతకు , దోపిడీకి గురైవుతున్న తీరు, పాలనలో సాచివేత, అణచివేతకు గురవుతున్న విధానంపై కమ్యూనిస్టులు కేంద్రీకరణ చేయటంలో వైఫల్యం గుర్తించాలని యంసిపిఐయు కోరుతున్నదని ఈ క్లాసుల్లో సామ్రాజ్యవాద, పెట్టుబడిదారి దోపిడీ ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్మాణం కోసం నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.తరగతుల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, వనం సుధాకర్, నజీర్, మంద రవి, నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదక్క, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండె బోయిన చంద్రయ్య మైనం శెట్టి రమేష్ మైత్రి రాజశేఖర్, గడ్డం నాగార్జున,మాలోతు జబ్బర్ నాయక్, కుసుంబ బాపు రావు, పోతుగంటి కాశీ, అంగడి పుష్ప, మాస్ సావిత్రి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలు తీరు భేష్




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుందని కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ శిక్షణ అసిస్టెంట్ సెక్షన్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారుభాగంగా హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవన వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం వచ్చిన ఈ బృందం ఈనెల 20 నుండి 24 వరకు నల్గొండ జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను అధ్యయనం చేశారు.కాగా శుక్రవారం ఈ బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్రతో సమావేశమై వారు అధ్యయనం చేసిన ప్రభుత్వ పథకాలపై అభిప్రాయాలను వెలుబుచ్చారుఈ సందర్భంగా పలువురు శిక్షణ అధికారులు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో అమలు చేస్తున్న మిషన్ భగీరథ, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, వైద్య సదుపాయాలు, గ్రామాలలో షెగ్రిగేషన్ షెడ్లు, స్మశాన వాటికలు, నర్సరీల నిర్వహణ, వరి ధాన్యం సేకరణ తదితర పథకాలు బాగున్నాయని తెలిపారు.డిఆర్డిఓ నాగిరెడ్డి, శిక్షణ నిర్వాహకులు వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.



# నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

## భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద ఆందోళన

**భద్రాచలం, అక్షిత ప్రతినిధి :**

నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతికి నిరసనగా భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద విద్యార్థులు, బంధువులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. దీంతో ఇక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నర్సింగ్ విద్యార్థిని కారుణ్య గురువారం ఉదయం అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కళాశాల ప్రాంగణంలో గాయాలతో పడి ఉన్న ఆమెను.. యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది. విద్యార్థిని మృతితో పారా మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం బంధువులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి నుంచి ర్యాలీగా కళాశాల వద్దకు వచ్చారు. కారుణ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు వచ్చిన ఛైర్మన్‌పై దాడికి విద్యార్థులు, బంధువులు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక నర్సింగ్ కళాశాల విద్యార్థిని కారుణ్య (18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ నేపథ్యంలో ఆమె బంధువులు.. కళాశాల ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని.. అలాగే నర్సింగ్ కళాశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గురువారం ఉదయం కళాశాలలో కారుణ్య అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఈ విషయాన్ని గమనించిన కాలేజీ యాజమాన్యం.. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించింది. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ.. సాయంత్రం మరణించింది. దీంతో ప్రభుత్వాసుపత్రి నుంచి కళాశాల వరకు కారుణ్య మృతదేహంతో ఆమె బంధువులు, కళాశాల విద్యార్థులు ర్యాలీగా చేరుకుని.. ఆందోళన చేపట్టారు. ఆ క్రమంలో కళాశాల వద్దకు చేరుకున్న చైర్మన్‌పై కారుణ్య బంధువులు దాడికి యత్నించగా.. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.

# పాలుతాగుతున్న పోచ్చమ్మ తల్లి

## ప్రచారంతో మదీనాగూడకు పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

నగర శివారులోని శేరిలింగంపల్లిలో అద్భుతం చోటు చేసుకుంది. భక్తులు ప్రసాదంగా సమర్పించిన పాలను అమ్మవారు తాగుతున్నారన్న ప్రచారంతో భక్తులు పోటెత్తారు. అదరుదైన, అద్భుతమైన ఘట్టాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మావారి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోతుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచమ్మతల్లి దేవత భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నదని జరుగుతన్న ప్రచారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడాలో చోటుచేసుకుంది. మదీనాగూడా గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం ఉంది. స్వయంభువుగా వెలసిన పోచమ్మతల్లి అమ్మవారికి ఇక్కడి స్థానికులు నిత్యపూజలు చేస్తారు. అయితే గత మూడు రోజులుగా అమ్మ వారు భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నట్లు ఆలయ పూజారి నవీన్ కుమార్ తెలిపారు. ఇదే విషయం ఆలయ కమిటీ వారికి తెలుపగా శుక్రవారం ఉదయం వారు స్వయంగా అమ్మవారికి చెంచాతో పాలు పట్టించారు. అమ్మవారు పాలను స్వీకరించినట్లు గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు పోచమ్మ తల్లి దేవాలయానికి బారులు తీరారు. ఉదయం నుండి అమ్మవారికి భక్తులు పాలు సమర్పిస్తూనే ఉన్నారు. ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తూ పూజలు చేస్తున్నారు.

# టిడిపి రాష్ట్ర బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించాలి

## అచ్చన్నాయుడు మంత్రి అయితే పార్టీకి లోకేశే బెటర్

## టిడిపి నేత బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

ఈ ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమైందని, చంద్రబాబు సిఎంగా ప్రమాణం చేస్తే టిడిపి పార్టీ బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించాలని టీడీపీ ముఖ్య నేత బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను లోకేష్‌కు అప్పగించాలన్నారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా అచ్చన్నాయుడు ఉన్నారు.ఇదే సమయంలో అచ్చెన్నాయుడిపై బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. అచ్చెన్నాయుడు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాగా పని చేశారని కొనియాడారు. ఇప్పుడు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది.. మంత్రి వర్గంలోకి వెళ్లనున్నారని తెలిపారు. చంద్రబాబు అమరావతిలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. నారా లోకేష్‌ను టీడీపీ అధ్యక్షుడిగా ప్రకటించాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. తాను తన కోసం అడగడం లేదని.. పార్టీ కోసమే లోకేష్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. నారా లోకేష్‌కు రాష్ట్ర పార్టీ సారధ్య బాధ్యతలు అప్పగిస్తే మరో 30 యేళ్లు టీడీపీకి తిరుగు ఉండదన్నారు. ఇటీవల జరిగిన పోలింగ్‌లో కూటమికే ప్రజలు పట్టం కట్టారని.. 130 స్థానాల్లో విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన బుద్దా వెంకన్న.. కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుతో పాటు.. లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి.. నలుగురు నాలుగు దిక్కులుగా పార్టీ కోసం పని చేశారని అన్నారు. గత ఎన్నికల్లో 23 సీట్లు డీపీకి వస్తే.. పార్టీ పని అయిపోయందని, పదవులు అనుభవించిన వారే వెటకారం చేశారని బుద్దా గుర్తు చేశారు. ఈ ఐదేళ్లు టీడీపీ కోసం చంద్రబాబు కుటుంబం మొత్తం నిలబడిందన్నారు. వారికి అండగా లక్షలాది మంది కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే ముహూర్తం కూడా ఖరారు అవుతుందని బుద్దా వెంకన్న అన్నారు. చంద్రబాబు తన ఆత్మకథను తప్పకుండా రాస్తారని చెప్పారు. అందులో బుద్దా వెంకన్న అనే వ్యక్తి కోసం తప్పకుండా ఒక పేజీ ఉంటుందన్నారు. చంద్రబాబు రాముడు అయితే.. ఆంజనేయుడిగా తాను విధేయుడిగా ఉన్నానని చెప్పుకొచ్చారు. నా దేవుడి కోసం నా రక్తంతో కాళ్లు కడిగానని.. ప్రపంచంలోనే ఇలా ఎవరూ చేసి ఉండరంటూ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. లోకేష్ తన పాదయాత్ర ద్వారా లక్షలాది మంది అభిమానం సంపాదించారని అన్నారు.సుపు జెండా రెపరెపలాడాలంటే.. లోకేష్ కు బాధ్యతలు అప్పగించాలని చంద్రబాబును బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం, నారా లోకేష్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఒకేరోజు జరగాలని ఆకాంక్షించారు. బీసీ నేతగా అచ్చెన్నాయుడికి ప్రమోషన్ ఇచ్చి, కీలకమైన మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



# కొండచరియలు విరిగిపడి వందమంది మృతి

**పాపువా న్యూగునియా,అక్షిత ప్రతినిధి :**

గ్రామంలోని కొండచరియలు విరిగిపడి సుమారు 100మందికి పైగా మృతి చెందిన ఘోర ఘటన శుక్రవారం పాపువా న్యూ గునియాలో జరిగింది. ఆస్ట్రేలియా బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ న్యూస్ నివేదిక ప్రకారం పాపువా న్యూ గునియా రాజధాని పోర్ట్ మోరెస్బీకి వాయువ్యంగా 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంగా ప్రావిన్స్ లోని మారుమూల కౌకలం గ్రామంలో స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో 100 మందికిపైగా మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బండరాళ్లు, శిథిలాలు, చెట్ల కింద మృతదేహాలను తొలగించడానికి అధికారులు, స్థానికులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# అన్ని వర్గాల ప్రజల కోసం జైలుకు వెళ్లిన










## నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నిబద్ధతగల నాయకుడు ప్రేమేందర్ రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రాష్ట్రంలో గత 10ఏళ్లు గా రైతుల నిరుద్యోగుల, ఉద్యోగుల, మహిళల, కోసం పోరాడింది బిజెపి నాయకులేనని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కోసం జైలు కెళ్ళి లాఠీ దెబ్బలు తిన్నది తాను తన పార్టీ నాయకులేనని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు శుక్రవారం కోదాడ పట్టణంలో వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడారు ఉద్యోగుల పి ఆర్ సి డి ఏ లు 37 జీవో రద్దు కోసం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కోసం రైతులకు రైతుబంధు రెండు లక్షల రుణమాఫీ ధాన్యానికి 500 బోనస్ వీటి కోసం పోరాడింది కాంగ్రెస్ వాళ్లు కాదని బిజెపి నాయకులైన అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల కోసం తాము పోరాటం చేస్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశారన్నారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఎద్దేవా చేశారు తనకు రాజకీయాల కంటే ధర్మమే ముఖ్యమని రాముని కించపరిచే వారికి ఓట్లు వేయవద్దని పిలుపునిచ్చారు బిజెపి కార్యకర్తలు అంతా రాముని వారసులమన్నారు కెసిఆర్ మెడలు వంచి ప్రజల పక్షాన పోరాడింది తానేనన్నారు కెసిఆర్ కి తనంటే భయమని తనపై 109 కేసులు పెట్టించారన్నారు హిందీ పేపర్ లీకేజీ చేయించానని కేసు పెట్టించడం హాస్యాస్పదమన్నారు కెసిఆర్ చరిత్ర అంతా తెలుసునని కార్ లోన్ కట్టకపోతే బ్యాంకు వారు జప్తు చేయడానికి వచ్చారని గుర్తు చేశారు అటువంటి కెసిఆర్ కుటుంబం నేడు వేల కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ రెండవ స్థానం కోసం పోరాడుతుందన్నారు టిఆర్ఎస్ పార్టీని పెంచి పోషించే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం మేధావులంతా ప్రేమేరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలన్నారు శాసనసభలో ఆరు గ్యారెంటీ ల అమలు కోసం పోరాడే తమ ఎనిమిది మంది సైనికులు లాంటి ఎమ్మెల్యేలు ఉన్నారు అన్నారు ఒక బీజేపీ కార్యకర్త పది మంది టిఆర్ఎస్ నాయకులతో సమానం అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోడీ పువ్వు మోడీ పువ్వు అని అన్ని వర్గాలు అంటున్నాయన్నారు పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో మెజార్టీ స్థానాలు బిజెపి కైసం చేసుకుంటుందని గంట పదంగా చెప్పారు కాంగ్రెస్ పార్టీ 80% హిందువులను విస్మరించి 15% ముస్లింల కోసం మైనార్టీ డిక్లరేషన్ తెరపైకి తెచ్చింది అన్నారు రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇస్తే హైదరాబాదులో జిహెచ్ఎంసి ఎన్నికల్లో హిందువులు గెలిచే 30 స్థానాల్లో ఎంఐఎం అభ్యర్థులు గెలిచారని ముస్లిం మైనార్టీలకు పై శాతం రిజర్వేషన్లు ఇస్తే ఎంఐఎం ఇంకెన్ని స్థానాలు గెలుస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు బెంగాల్లో మతపరమైన రిజర్వేషన్లపై ప్రస్తావించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం 5 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందన్నారు అన్ని వర్గాలకు అన్ని రావాలంటే బిజెపిని గెలిపించాలని పిలుపునిచ్చారు ప్రేమాయెందర్ రెడ్డి 40 ఏళ్లుగా నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి పని చేసే వ్యక్తిని న్యాయవాదిగా ఉన్నత విద్యావంతునిగా పూర్తి అవగాహన వ్యక్తి అని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన హామీపై కొట్లాడే వ్యక్తి అని కితాబు ఇచ్చారు. శాసనమండలి ఎన్నికల్లో టిఆర్ఎస్ వాళ్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటు తాము వేసుకొని రెండో ఓటు కాంగ్రెస్ వారు మొదటి ప్రాధాన్యత ఓటు తాము వేసుకొని రెండో ప్రాధాన్యత ఓటు బి ఆర్ ఎస్ కు వేసుకుంటామని కుమ్మక్కయ్యారని విమర్శించారు టిఆర్ఎస్ పార్టీ ఓటుకు 2000 ఇవ్వడానికి సిద్ధంగా ఉందని 2000 రూపాయలు తీసుకొని పోరాడే బిజెపికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు . ఉద్యోగులు ఉపాధ్యాయులు న్యాయవాదులు నిరుద్యోగులు పట్టబద్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా పలువురు బండి సంజయ్ ని ఘనంగా సన్మానించారు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డి పత్తిపాటి విజయ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి చల్లా శ్రీలత రెడ్డి రాష్ట్ర నాయకురాలు బండారు కవిత అమరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కన్వీనర్ కనగాల నారాయణ బొలిశెట్టి కృష్ణయ్య యాద రమేష్ నూనె సులోచన మల్లె బోయిన అంజి యాదవ్ అన్నే కంటి రామచంద్రయ్య ఓరుగంటి కిట్టు కనగాల వెంకటరామయ్య ఓరుగంటి కిట్టు సాతులూరి హనుమంతరావు,జుట్టుకొండ బసవయ్య వాళ్ళ నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థులు గ్రామ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు పలు హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

మహారాష్ట్రలోని ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య 10కి చేరింది. పేలుడు ఘటన గురువారం జరిగింది. మహారాష్ట్రలోని డోంబివాలి ఎంఐడీసీ ప్రాంతంలోని ఓ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలింది. ఈ ప్రమాదంలో 10మంది మృతి చెందగా, మరో 60 మందికి పైగా గాయపడ్డారు. ఫ్యాక్టరీ యాజమాన్యంపై పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు.ముదాన్ కెమికల్ ఫ్యాక్టరీలోగురువారం మధ్యాహ్నం 1.40 గంటలకు బాయిలర్ పేలడంతో పేలుడు సంభవించింది. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 10 మృతదేహాలను వెలికితీశారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించారు. క్షతగాత్రుల చికిత్స ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం కూడా ప్రభుత్వం ప్రకటించింది. డోంబివాలి బాయిలర్ పేలుడు కేసుపై ఉన్నత స్థాయి విచారణకు సిఎం ఆదేశించారు. ఘటనపై ముఖ్యమంత్రి షిండేతో పాటు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఎనిమిది మందిని సస్పెండ్ చేసినట్లు ఆయన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. సంఘటనా స్థలానికి ఎన్‌డిఆర్‌ఎఫ్, టిడిఆర్‌ఎఫ్ అగ్నిమాపక దళం బృందాలను రప్పించామని ఫడ్నవీస్ ట్వీట్‌లో రాశారు. సహాయ, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ పేలుడు శబ్దం కిలోమీటరు దూరం వరకు వినిపించిందని తెలిపారు. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలకు పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. పలు ఇండ్లు కూడా దెబ్బతిన్నాయన్నారు. మధ్యాహ్నం 1.40 గంటల సమయంలో పేలుడు శబ్దం వినిపించిందని విపత్తు నిర్వహణ శాఖ అధికారి యాసిన్ తద్వీ తెలిపారు. పేలుడు తర్వాత సమీపంలోని మూడు ఫ్యాక్టరీలకు మంటలు వ్యాపించాయి. చాలా దూరం నుండి పొగ, మంటలు కనిపించాయి.ఘటనా ప్రాంతంలో పారిశ్రామిక భద్రతా విభాగం లేదని మహారాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేత అంబదాస్ దాన్వే అన్నారు. అలాంటి కర్మాగారం నివాస ప్రాంతానికి సమీపంలో ఉండకూడదు. ఇదే అతి పెద్ద నేరం. ఒక సాంకేతిక వ్యక్తి అక్కడ ఉండాలి. ఒక సాధారణ కార్మికుడు రియాక్టర్‌ను నిర్వహించలేరు.

# బంగ్లా ఎంపి మహమ్మద్ అన్వర్ హత్యలో హనీట్రాప్

## వలపువలలోకి లాగా క్రూరంగా హత్య

## సన్నిహితంగా ఉంటూనే హత్యకు సహకరించిన కొందరు

## అక్రమ వలసదారుడిని అరెస్ట్ చేసిన కోల్‌కతా పోలీసులు

**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి :**

చికిత్స కోసం పశ్చిమ బెంగాల్‌కు వచ్చి హత్యకు గురైన బంగ్లాదేశ్ ఎంపీ మహమ్మద్ అన్వర్ ఉల్ అనర్ కేసులో మరిన్ని దారుణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఓ మహిళతో ఆయనను వలపు వలలోకి లాగి హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఓ అక్రమ వలసదారుడిని కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. హత్య అనంతరం మృతదేహాన్ని అదృశ్యం చేసేందుకు నిందితులు దారుణంగా ప్రవర్తించారని తెలుస్తోంది. దానిపై చర్మాన్ని ఒలిచి.. ముక్కలుగా నరికినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అన్వర్ హత్య కేసులో సీసీటీవీ దృశ్యాలను పోలీసులు పరిశీలించారు. అమెరికాలో నివసించే ఓ మిత్రుడు అద్దెకు తీసుకున్న టౌన్‌హాల్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన ఆయన.. ఆ తర్వాత తిరిగిరాలేదని గుర్తించారు. బంగ్లా ఎంపీని ఓ మహిళతో హనీట్రాప్ చేయించి ఆ అపార్ట్‌మెంట్‌లోకి రప్పించి ఉంటారని ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుడి స్నేహితుడికి ఆ మహిళ సన్నిహితురాలే. ప్లాట్‌లోకి వెళ్లగానే ఆయనను హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నాం అని బెంగాల్ సీఐడీ అధికారి ఒకరు వెల్లడించారు. ఇప్పటి వరకు ఉన్న ఆధారాలను పరిశీలిస్తే ఎంపీని గొంతునులిమి చంపినట్లు తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాత ఆయన మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఉంటారని భావిస్తున్నారు. ఆయన చర్మాన్ని వేరు చేశారు. దుర్వాసన రాకుండా ఉండేందుకు శరీర భాగాలకు పసుపు కలిపి పెట్టినట్లుగా అనిపిస్తోంది. కొన్ని భాగాలను ఫ్రిజ్‌లో పెట్టినట్లు ప్రాథమికంగా నిర్ధరించాం. అక్కడి నుంచి నమూనాలను సేకరించాం. ఎంపీ శరీర భాగాలను ఎ÷–లాస్టిక్ బ్యాగుల్లో తీసుకుని వివిధ ప్రదేశాల్లో పడేసి ఉంటారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి వచ్చిన వలసదారు జిహాద్ హవల్దార్‌ను పోలీసులు ముంబయిలో అరెస్టు చేశారు. ఈ ఘోరంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు. ఎంపీని హత్య చేసి ఆయన మృతదేహాన్ని గుర్తించడానికి వీల్లేకుండా ఛిద్రం చేసినట్లు నిందితుడు హవల్దార్ అంగీకరించాడు. ఈ ఘటన వెనుక ప్రధాన సూత్రధారి బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరుజమాన్ అని బయటపెట్టాడు. అతడి ఆదేశాలతోనే తాను ఈ పనిచేసినట్లు విచారణలో చెప్పాడు' అని సీఐడీ వర్గాలు వెల్లడించాయి.

# బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు

## బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడమే ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి అన్నారు. ప్రశ్నించిన వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నదని అన్నారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తేలేదని సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి నేటి వరకు ఈ పరంపర కొనసాగిస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చీ రాగానే డిసెంబర్ 4నే హుజురాబాద్ లో రావుల భరత్ రెడ్డి అనే బీఆర్ఎస్ కార్యకర్తపై కేసు పెట్టారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై లాఠీచార్జికి నిరసనగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు అతనిపై ఓ పోలీసు ఫిర్యాదు చేస్తే కేసు పెట్టారు. అలాగే.. డిసెంబర్‌లో పంటలు ఎండిపోతున్నాయి. కాలువల్లో నీళ్లు రావడం లేదని ప్రశ్నించినందుకు తుంగతుర్తికి చెందిన సురేష్ యాదవ్ పై డిసెంబర్ 20న దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి, అట్రాసిటీ కేసు పెట్టారు.ప్రభుత్వాన్ని విమర్శించాడని కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ కు చెందిన పిట్టల శ్రవణ్ పై సైబర్ క్రైమ్ పోలీసులు మార్చి 5న కేసు పెట్టారు. మార్చి 15న పంటలు ఎండుతున్నాయని ఎండిన పంటల వీడియో తీసి రైతులతో మాట్లాడించి సోషల్ మీడియాలో పెట్టిన ధర్మపురికి చెందిన సల్వాజీ మాధవరావుపై దాడి చేశారు. పైగా అతనిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి జైలుకు పంపించారని గుర్తు చేశారు. ఓయూలో నీరు, కరెంటు కొరత ఉందంటూ సెలవులు ప్రకటిస్తూ హాస్టల్ వా÷–డ్గ÷న్ ఇచ్చిన సర్క్యులర్ ను సోషల్ మీడియాలో పెట్టినందుకు మే 1వ తేదీన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిషాంక్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాగేందర్ పై కేసు పెట్టారు. జైలుకు పంపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్ ని పోస్ట్ చేశారు. అయినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కొణతం దిలీప్, హరీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఇలా అనేక మందిపై కేసులు పెట్టారని మండిపడ్డారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ ప్రయత్నాల్లో భాగంగానే ఇవన్నీ చేస్తున్నారని ఆరోపించారు. కేసులకు భయపడి ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపడం ఆపేస్తారని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టున్నారు. కానీ, మేమంతా కేసీఆర్ గారు తయారు చేసిన సైనికులం, ఉద్యమం చేసి లాఠీ దెబ్బలు తిని, తూటాలకు ఎదురెల్లినోళ్లం. ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎవరికి అధికారం శాశ్వతం కాదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హితవు పలికారు.


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com




# బుజ్జితో ప్రయాణం ఎంతో ఆసక్తికరం

## అమితాబ్, కమల్ సర్‌లతో నటించడం అదృష్టం

బుజ్జితో కలిసి భైరవ చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరం. ఈ పాత్రలతో మూడేళ్లు ప్రయాణం చేశా' అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. జూన్ 27న సినిమాని విడుదల చేస్తున్నారు. పురాణాలతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిది. ఇందులో భైరవ అనే పాత్రలో కనిపిస్తారు ప్రభాస్. బుజ్జి అనే పేరుతో కూడిన వాహనం కూడా కథలో కీలకం. బుజ్జి, భైరవ పాత్రల్ని పరిచయం చేస్తూ బుధవారం రాత్రి రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ వేడుకని నిర్వహించారు. బుజ్జి వాహనాన్ని నడుపుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చి అభిమానుల్ని అలరించారు ప్రభాస్. ఇదే వేడుకలో 'బుజ్జి - భైరవ' టీజర్‌నీ ప్రదర్శించారు. 'ఇంక తిరిగి వెళ్లేదే లేదు...' అంటూ ప్రభాస్ చేసిన సందడి టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేడుకలో ప్రభాస్ మాట్లాడుతూ 'అమితాబ్... కమల్ హాసన్ నటనని చూసి భారతదేశం స్ఫూర్తి పొందింది. అలాంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. అమితాబ్ బచ్చన్‌లాంటి నటుడు మన దేశంలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఆయన స్ఫూర్తితోనే వచ్చాం మేమంతా. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ సర్ నటించిన 'సాగరసంగమం' చూసి అలాంటి దుస్తులు కావాలని మా అమ్మని అడిగి తెప్పించుకున్నా. ఇందులో ఉన్న మరో అందమైన స్టార్ దీపికా పదుకొణె. ఆమెతో కలిసి పనిచేయడం మంచి అనుభవం. దిశా పటానీని హాట్ స్టార్ అంటుంటారు మా నిర్మాత స్వప్నదత్. నిర్మాత అశ్వనీదత్ ఈ వయసులోనూ శ్రమించే విధానం చూసి ఎంతో నేర్చుకోవాలనిపిస్తుంది. ఇంత ఖరీదైన సినిమా తీస్తూ కూడా, ఇంకా ఏం చేద్దాం అని అడుగుతుంటారు.




# దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకుపైగా వ్యూస్

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్ ను లాంఛ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది.ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. కాగా మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# లవ్‌మీ సినిమాతో వస్తున్న వైష్ణవి చైతన్య


ఈమధ్య కాలంలో ఒక తెలుగమ్మాయికి మంచి పేరు వచ్చిందంటే ఆ అమ్మాయి ఒక్క వైష్ణవి చైతన్య అనే చెప్పాలి. 'అల వైకుంఠపురంలో' అల్లు అర్జున్‌కి చెల్లెలుగా నటించి 'వాళ్ళు నా చున్నీ ఎత్తుకెళ్లి పోయారురా' అంటూ అల్లు అర్జున్ తో అన్న ఆ సన్నివేశం అందరికీ గుర్తుంది. అదే వైష్ణవి చైతన్య గురించి అదే అల్లు అర్జున్ 'బేబీ' సినిమా విజయోత్సవ సభలో ఎంత గొప్పగా చెప్పారో కూడా అందరికీ తెలిసిన విషయమే. వైష్ణవి చైతన్య 'బేబీ' అనే సినిమాతో తెలుగు పరిశ్రమలో ఒక ప్రకంపనలు సృష్టించింది. ఎక్కడినుండో వచ్చి తెలుగురాని కథానాయికలు ఏలుతున్న ఈ సమయంలో అవకాశం ఇస్తే తెలుగు అమ్మాయి ఎంత చక్కటి ప్రతిభను కనబరుస్తుందో చేసి చూపించింది వైష్ణవి. 'బేబీ' సినిమాతో విమర్శకుల ప్రశంసలే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో యువతని కూడా ఇట్టే ఆకర్షించిన నటి వైష్ణవి చైతన్య. ఇప్పుడు 'లవ్ మీ' సినిమాకి ప్రత్యేక ఆకర్షణ వైష్ణవి చైతన్య అని మాత్రమే చెప్పాలి అని అంటున్నారు.'మే 25న విడుదలవబోతున్న 'లవ్ మీ' సినిమాలో అందరి దృష్టి ఇప్పుడు వైష్ణవిపైనే ఉన్నాయని తెలుస్తోంది. 'బేబీ' సినిమాతో ఒక సంచలనం సృష్టించిన వైష్ణవి, 'లవ్ మీ' లో ఎలాంటి పాత్ర చేస్తోంది, ఆమె ప్రతిభని తెలుగు ప్రేక్షకులకి మరోసారి చూపించే దిశగా ఆ పాత్ర ఉంటుందా అనే ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో కథానాయకురాలిగా నటించటంతో పాటు, ఒక పాట కూడా పాడింది వైష్ణవి. లెజండరీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం సమకూరిస్తే, అయన సంగీత దర్శకత్వంలో వైష్ణవి పాట పాడటం ఇంకొక ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకి దర్శకుడు అరుణ్ భీమవరపు, ఛాయాగ్రహణం దేశంలో అత్యంత ప్రతిభావంతుడైన పీసీ శ్రీరామ్. ఇంతమంది పెద్ద పెద్ద సాంకేతిక నిపుణలతో పనిచేసే అవకాశం తన కెరీర్ ఆరంభంలోనే వైష్ణవికి రావటం నిజంగా ఆమె ప్రతిభకి తార్కాణం. ఆశిష్ రెడ్డి ఈ సినిమాలో కథానాయకుడు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.





# కాజల్ సత్యభామ సినిమా జూన్ 7కు వాయిదా

మే 31న సుమారు అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతాయయనుకుంటున్న సమయంలో అందులో ఒక్కో సినిమా వాయిదా పడుతూ వస్తోంది. సుధీర్ బాబు నటించిన 'హరోం హర' మే 31న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు ఆ సినిమా జూన్ 14న విడుదలవుతుంది. ఇప్పుడు ఇంకో సినిమా కూడా విడుదల వాయిదా వేశారు. కాజల్ అగర్వాల్ పోలీసు పాత్రలో నటించిన 'సత్యభామ' సినిమా కూడా విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జూన్ 7 అని అధికారికంగా ప్రకటించారు. మే 31న ఎక్కువ సినిమాలు విడుదలకి ఉండటంతో, అందరితోపాటుగా ఎందుకు పోటీ అని జూన్ 7 కి ఈ 'సత్యభామ' ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమా ప్రీ విడుదల వేడుక మాత్రం యధావిధిగా జరుగుతుందని చెపుతున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ సినిమా ప్రీ విడుదల వేడుకలో పాల్గొంటారని చెప్పారు.



# బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది.ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

### –జేఏసీ, అఖిలపక్ష నాయకుల డిమాండ్



**చేర్యాల,మే 24 అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి, నియోజకవర్గంగా పునరుద్ధరించాలని కోరుతూ జేఏసీ మరియు అఖిలపక్ష నాయకుల డిమాండ్ చేస్తూ, శుక్రవారం అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బిరన్న అధ్యక్షతన ఓ ప్రైవేటు కళాశాలలో జేఏసీ మరియు అఖిలపక్ష నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలను కోరుతూ చేర్యాల పట్టణ మరియు చేర్యాల మద్దూరు కొమురవెల్లి దుల్మిట్ట మండలాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా గత ఏడూ సవత్సరాలుగా ఉద్యమ పోరాటాలు చేశామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ,బీఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి వాగ్దానం చేసి మాట తప్పారని, అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పార్టీ అభ్యర్థి ఓటమి చెందిన ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు కూడా జనగామ ఎన్నికల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో తాము అధికారంలోకి వస్తే చేర్యాల ను రెవెన్యూ డివిజన్ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చి ఆరు నెలలు గడిచిన చేర్యాల రెవెన్యూ డివిజన్ గురించి మాట్లాడకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా జూన్ 1వ తేదీ వరకు రెవెన్యూ డివిజన్ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజల మద్దతుతో జేఏసీ మరియు అఖిలపక్ష నాయకులు అందరు కలిసి అడుగడుగునా నిలదీయాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,జేఏసీ నాయకులు తాడెం ప్రశాంత్, బిజ్జ రాము,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బురుగు సురేష్,జిల్లా కార్యదర్శి తోకల ఉమారాణి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణ రెడ్డి,సీపీఎం పార్టీ వివిధ మండలాల కార్యదర్శులు కొంగరి,వెంకట్ మావో,ఆలేటి యాదగిరి, చొప్పరి రవి కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,మాజి సర్పంచ్ తాడూరి రవీందర్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ,కుర్మ సంఘం నాయకులు కామళ్ల అనీల్, ఓరుగంటి శంకర్,బిజెపి పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు మన్నే సత్యవర్ధన్, సీపీఎం నాయకులు బోయిని మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### –సీపీఐ,కాంగ్రెస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

**చేర్యాల,మే 24 అక్షిత ప్రతినిధి:**





నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. శుక్రవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు ఇంటింటా తిరుగుతూ పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టభద్రులకు చేసింది శూన్యమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి పట్టభద్రులంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం మోసం చేసిందని, పేద వర్గాలకు మోసం చేసినా టిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కనుక పట్టభద్రులందరూ ఆలోచించి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. హైమద్, నాయకులు అవ్వల శ్రీనివాస్, కోయినేని సుధీర్, బోయిని హరికృష్ణ, ఎండీ. సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి ..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఉప ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం రోజు మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మల్లన్న గెలిపించాలని అన్నారు తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుకగా ప్రజల వైపున ఉండి పట్టభద్రుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారని ఆమె అన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తీన్మార్ మల్లన్న పై చేసిన ఆరోపణలను రుజువు చేయాలని, ప్రజలకు సేవ చేయాలంటే బిట్స్ పిలానీలో చదవలసిన అవసరం లేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి సోమనాథ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణామాచర్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, పి ఎస్ ఎస్ డైరెక్టర్ కుంట రమేష్ మండల యూత్ అధ్యక్షులు ఎండి మహమ్మద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడుఎండీ అఫ్రోజ్ ఖాన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చకుమార్ స్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి సోడపు శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మూనీత, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, కృష్ణారెడ్డి, నాయకులు సమ్మయ్య, ఉల్లేగుల నర్సయ్య,ఏసీ రేడ్డి శ్రీనివాస్ రేడ్డి, మచ్చ నిలయ్య, గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రేడ్డి,ఈ రెడ్డి నర్సింహా రేడ్డి, ఉల్లేగుల యాదగిరి, గబ్బెట బాబు, సుదర్శన్ రేడ్డి, గార బిక్షపతి, కోతి వీరన్న, పాల్వంచ కోటేశ్వరరావు, కుంట రాజు, కాంచన పల్లి వనజ రాణి, కౌడగాని ఉమా, పీరనిమారయ్య, లీ%శీ%గయ్య,శ్రీను, ఉపాల్ స్వామి, నరసింహమూర్తి, యాకుబ్, కుంట రాంబాబు, గుగులోతు విజయ్, రఫి ,సంతోష్ యూత్ నాయకులు కళ్యాణ్, ప్రవీణ్, ఫెరోజ్,శేఖర్,రాజేష్, సచిన్,గిరాగని వేణు, రాజు,రా%శీ%మూర్తి,మండల సోషల్ మీడియా బండి రాజేందర్ ,టౌన్ సోషల్ మీడియా ఉబ్బనీ నవీన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## సమాధులు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చిన కొత్తూరు మేరకులస్తులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన మేర కులస్తులకు చెందిన సమాధులను తొలగించి ఆ స్థలాన్ని అక్రమించుటకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కొత్తూరు గ్రామానికి చెందిన మేరకులస్తులందరూ శనివారం రోజు మండల కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.



## మాదిగలను అణచి వేసే కుట్ర

### మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గత 30 సంవత్సరాలుగా మాదిగ సంఘాలను అధికారానికి దూరం చేసి అణచివేసే కుట్రలు చేశారని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా చేశారని మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ ఆరోపించారు. శుక్రవారం ఉమ్మడి జిల్లాల మాదిగ సంఘాల మహాకూటమి సమీక్ష సమావేశం మిర్యాలగూడ రాజీవ్ భవన్లో మహాకూటమి నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్,పోకల రవికుమార్, మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో పోకల కిరణ్ మాదిగ మాట్లాడుతూ మాదిగ ఉప కులాల ప్రజలను రాజ్యాధికారానికి దూరం చేసి అనగదొక్కాలని చూస్తున్నారని అందుకే మాదిగ సంఘాల ను మహాకూటమి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కులగలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం గా రిజర్వేషన్లు కేటాయించి ప్రకటించాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న కోటి మంది మాదిగ ఉప కులాల ప్రజలను గౌరవించి నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మాదిగ సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారాగా హక్కులు పొందేందుకు ప్రతి ఒక్కరూ మహాకూటమి పక్షాన నిలబడేందుకు గ్రామ మండల డివిజన్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గత 30 సంవత్సరాలుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్న ప్రజలను చైతన్యం చేసుకొని సంక్షేమ పథకాలు పొందే విధంగా తమరు హక్కులు సాధించుకోవాలని తెలిపారు. మహా కూటమి చైర్మన్గా ఎన్నుకోబడినందుకు మిర్యాలగూడ పక్షాన గజమాలతో సత్కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాహ కూటమి నాయకులు తలకుప్పుల సైదులు ఉర రామకృష్ణ, గూడపూరి శ్రీను, పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్, పుట్ట జంగన్న, బి సైదులు, గోసంగి శ్రీను, అలంపల్లి నాగేశ్వరరావు, పరంగి సురేష్, ద్రైద రవి, బొంగరాల వెంకటయ్య,మంద శ్రీను,పోకల నాగయ్య, సైదులు వెంకన్న ద్రైద రవి మత్స శామ్ పాల్గొన్నారు.

## యూనిఫాం దుస్తులు ..కుట్టు పనుల పరిశీలన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అమ్మ ఆదర్శ పాఠశాలలు కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాం దుస్తులు కుట్టే పనులను స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీ హాలులో కమిటీలోని స్వయం సహాయక సంఘాల మహిళలు దుస్తులు కుట్టే పనులను పరిశీలించి నాన్యమైన పని చేయాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల సుమారు 4,225 మంది విద్యార్థుల దుస్తులను ప్రకాష్ నగర్, శాంతినగర్, ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీ హాలుల్లో మహిళలు కుడుతున్నారన్నారు. ఆయన వెంట మెప్మా టీఎంసి బక్కయ్య, సిఓ ఏం. శ్రీనివాస్ లున్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలోని సిటీ మెట్రో ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో 129 డివిజన్ మహిళా అధ్యక్షులు హేమలతరెడ్డి కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్, యాదయ్య,బాలక్రిష్ణ, మల్లేష్, మహేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సి అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపుకు దిశానిర్దేశం చేసిన నేతలు



**మిర్యాలగూడ? అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 27 జరిగే వరంగల్– ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో భాగంగా ఈరోజు మిర్యాలగూడ పట్టణం, రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు వార్డ్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, వార్డ్ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ, యువనేత నల్లమోతు సిద్దార్థ, ఉద్యమ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారీ మాట్లాడుతూ తమతమ వార్డులో ఉన్న పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి, ఓటు విధానాన్ని వివరించాలని, అందుబాటులో లేని ఓటర్లను గుర్తించి వారిని సంప్రదించి వారి మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికి వేసి ఆశీర్వదించాలని కోరాలన్నారు, అన్నీ పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఓటింగ్ జరిగేలా చూడాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ పరిధిలో 144 సెక్షన్ అమలు

### –పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**చేర్యాల,మే 24 అక్షిత ప్రతినిధి:**

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టపద్రుల ఎమ్మెల్సీ బై ఎలక్షన్ సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమరవెల్లి, మద్దూర్, దూల్మిట్ట, మండలాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎన్నికల తేదీ: 27 సోమవారం నాడు ఉన్నందున, నాలుగు మండలాలలో పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేదీ: 25-05-2024 సాయంత్రం 4 గంటల నుండి తేదీ: 28-05-2024 ఉదయం 8 గంటల వరకు 144 సి.ఆర్.పి.సి సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా కమిషనర్ తెలిపారు. నాలుగు మండలాల పరిధిలో చేర్యాల పట్టణంలో మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు రెండు పోలింగ్ కేంద్రాలు,కొమురవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఒక పోలింగ్ కేంద్రం. మద్దూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ఒక పోలింగ్ కేంద్రం. మరియు దూల్మిట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఒక పోలింగ్ ఉన్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం, 25 మే 2024 | పేజీలు : 8




### మాజీ మంత్రి హరీష్‌రావు ఎదుట రైతుల ఆవేదన



వార్త 8లో

# రైతులను దగా చేసిన కాంగ్రెస్ సర్కార్

**రేవంత్ కంటే మల్లన్న డేంజర్**
**విద్యావంతుడు రాకేష్ రెడ్డి**
**మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**నకిరేకల్, అక్షిత ప్రతినిధి :**

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సమావేశం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరై ప్రసంగించారు. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అద్భుత కల్పనలు సృష్టించి అధికారంలోకి వచ్చిన తర్వాత ...మిగతా 3లో



## తీన్మార్ మల్లన్నకు పీఆర్టీయూ మద్దతు

వార్త 8లో



## రవాణా సౌకర్యానికి ఇబ్బందులు కలిగిస్తున్న దుకాణాలను తొలగించాలని వినతి

వార్త 8లో

# నిద్రించి నిరసన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో కమిషనర్ నిద్రించడాన్ని నిరసిస్తూ మునిసిపాలిటి ముందు శుక్రవారం ఆర్టీఐ నేతలు నిద్రించి నిరసన తెలిపారు. ఈ4సందర్భంగా సమాచార హక్కు చట్టం సలహా, సహాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సరికొండ రుషికేశ్వర రాజు, చిలుముల కొండలు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ నిద్రపోతున్న ఫోటో కొన్ని వార్తాపత్రికలలో రావడం జరిగిందన్నారు. కలెక్టర్, సిడిఎంఏ కమిషనర్ అంశాన్ని సుమోటోగా స్వీకరించి వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సమాచార హక్కు చట్టం సహాయ, సలహా సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు మచ్చ మధుకర్, డి . కార్తీక్ రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు మంద శేఖర్, గణేష్‌లున్నారు.



# మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమీషనర్ అండ్ డైరెక్టర్ డి . దివ్య ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు...మిగతా 2లో



# బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం

**25న 4 గంటల నుంచి 27 వరకు**
**కలెక్టర్ హరి చందన**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎంఎస్‌లపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ ఖమ్మం నల్గొండ...మిగతా 2లో





## తీన్మార్ మల్లన్న విజయానికి అందరూ కృషి చేయాలి

వార్త 4లో

# తప్పులకు ఆస్కారం ఇవ్వొద్దు ...కలెక్టర్ హరి చందన





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై పలు సూచనలు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలను ఆశమాషిగా తీసుకోవద్దని, అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకోవాలని శిక్షణలోనే మాదిరి పోలింగ్ ను నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలో తెలుసుకోవాలని, ఇండిలేబుల్ ఇంక్ తో సహా అన్ని విషయాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పట్టబధ్రుల ఉప ఎన్నిక సందర్భంగా 800 పైబడి ఉన్న ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 2 బ్యాలెట్ బాక్సులు ఇవ్వడం జరుగుతుందని , ఇటీవలే పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించినందున ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లకు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్క్ చేయాలని అన్నారు .ఓటర్లు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేసిన వాయిలెట్ స్కెచ్ పెన్ ద్వారా మాత్రమే ఓటు వేయాలని, ఓటును ప్రాధాన్యత క్రమంలో వేయాల్సి ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రంలోకి సెల్ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిల్, ఇంకు పెన్నుల లాంటివి అనుమతించవద్దని ఆమె చెప్పారు. ఎవరైనా ఓటు వేసిన తర్వాత సెల్ఫోన్తో ఫోటో తీసినట్లైతే క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వెబ్ కాస్టింగ్ నియంత్రణలో ఉంటుందని అన్నారు. అంతేకాక సూక్ష్మ పరిశీలకులు, పిఓ,ఏపిఓ ఇతర పోలింగ్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాన్ని గమనిస్తూ ఉండాలని, బ్యాలెట్ బాక్స్ లను సీల్ చేయడం ,అన్ని స్టాట్యూటరీ మెటీరియల్ సక్రమంగా సీల్ చేయడం జాగ్రత్తగా చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం బయట ఓటు ఎలా వేయాలో తెలియజేసే పోస్టర్ను ప్రదర్శించడం జరుగుతుందని, అదేవిధంగా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను సైతం ప్రదర్శించడం జరుగుతుందని వీటన్నిటిని ఓటర్లకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఫామ్- 16 సరిగా తీసుకోవాలని మాక్ పోలింగ్ మొదలుకొని పి ఓ డైరీ అన్ని విషయాల్లో పూర్తి అప్రమత్తంగా ఉండి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆమె సూచించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై తెలియజేశారు. మొదటి ప్రెసిడింగ్ అధికారి ,రెండవ ప్రెసైడింగ్ అధికారి చేయాల్సిన విధులను ఆయన వివరంగా తెలియజేశారు.ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలో శిక్షణకు హాజరైన పోలింగ్ సిబ్బందితో మాదిరి ప్రదర్శన నిర్వహించారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవోలు, మాస్టర్ ట్రైనర్ బాలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలి

## వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టబద్రుల ఉప ఎన్నికల పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జ



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సూక్ష్మ పరిశీలకులు శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు గమనించాలని శాసనమండలి ఉపఎన్నికల పరిశీలకులు, సీనియర్ ఐఏ ఎస్ అధికారి రాహుల్ బొజ్జ అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో శాసనమండలి ఉపఎన్నిక పోలింగ్ పై సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.పోలింగ్ జరుగుతున్న సందర్భంలో సూక్ష్మ పరిశీలకులు చేయాల్సిన విధులను, చేయకూడని పనులను తెలియజేస్తూ, ఎన్నికల కమిషన్ విధివిధా నాలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియ జరుగుతున్నది లేనిది ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ శాసనమండలి పట్టబధ్రుల ఉప ఎన్నికల పోలింగ్ లో భాగంగా ఏజెంట్ల హాజరు, బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రక్రియ, ఓటర్ ను గుర్తించే ప్రక్రియ , రహస్య ఓటింగ్ విధానం అన్ని విషయాలను ఎప్పటిక ప్పుడు పరిశీలించాలని చెప్పారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, జిల్లా మీసేవ అధికారి రాజశేఖర్, మాస్టర్ ట్రైనర్స్ బాలు, గోపిలు పాల్గొన్నారు.



# మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 29న ఈ మేరకు జారి అయ్యాయని, ఎన్నికలు ఉండటం ఏర్పాటు చేయలేక పోయామని అన్నారు. కార్యాలయంలో పని చేసే సీనియర్ మహిళా ఉద్యోగి, లేక మహిళా ఉద్యోగి లేకుంటే వేరే శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి అధ్యక్షతన, న్యాయ పరిజ్ఞానం ఉన్న, సామాజిక కార్యకలాపాల్లో అనుభవమున్న ఇద్దరు మహిళలను, మహిళల కోసం పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థల నుండి ఒక మహిళను కమిటీలో నియమించేందుకు అన్ని స్థానిక సంస్థల్లో చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు. ఈ మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పని చేసే ప్రాంతంలోనే మహిళా ఉద్యోగులపై లైంగిక, ఇతర వేధింపులకు పాల్పడిన వారిపై ఫిర్యాదుల నమోదు చేసి యాక్ట్ 2013 ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు.

**సమస్యల పరిష్కారానికి వార్డు ఆఫీసర్లు**

మిర్యాలగూడ మున్సిపాల్టీలోని 48 వార్డులలో సమస్యల పరిష్కారానికి 11 మందిని వార్డు ఆఫీసర్లుగా నియమించామని కమీషనర్ తెలిపారు. 8, 9,10, 11, 12 వార్డులకు యుడిఆర్ఐ ఎం.ఎ. రహీంను, 22, 23, 24, 25, 39 వార్డులకు ఎల్జిఇ ఎం.వెంకటేశ్వర్లు, 14, 33, 34, 35, 46 వార్డులకు సిహెచ్.సైదులు, 30, 42, 43, 44, 48 వార్డులకు పి.శ్రీనివాస్, 6, 7, 20, 21 వార్డులకు పి.సరిత, 15,16,17, 37 వార్డులకు కె.పావని? 18, 19, 36, 45 వార్డులకు ఏం. సురేష్, 26, 27, 28, 40 వార్డులకు ఎన్.సంధ్య, 13, 29, 31, 32 వార్డులకు వై.రాధ, 1, 2, 3, 4, 5 వార్డులకు జూనియర్ అసిస్టెంట్ ఎస్.సంగీత్, 38, 41, 47 వార్డులకు జె. ప్రణితలను వార్డు ఆఫీసర్లుగా నియమించామన్నారు. ఆయా వార్డుల్లో ఉన్న డ్రైనేజీ, అక్రమ నిర్మాణాలు, తాగు నీటి, నీటి నిల్వలు తదితర సమస్యలను ప్రతి రోజు తెలుసుకుని నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఆయన వెంట అకౌంటెంట్ డి. కళ్యాణి ఉన్నారు.

# బల్క్ ఎస్ఎంఎస్లపై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరారు.

# నేడు మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్ మాదిగ జిల్లాకి రాక

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్ మాదిగ నేడు ఖమ్మం రానున్నారు. కూటమి నిర్మాణం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ నియోజకవర్గ కన్వీనర్లను నేడు ప్రకటించనున్నారు.నూతన యువనాయకత్వాన్ని భాగస్వాములను చేస్తూ ఈ కూటమి ముందుకు వెళుతుందని ఈ కూటమి విధివిధానాలను నేడు రాష్ట్ర చైర్మన్ వివరించడం జరుగుతుందని జిల్లా ఉమ్మడి జిల్లా లో ఉన్న మాదిగ సంఘాల నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా సమన్వయకర్తలు కొమ్ము ప్రసాద్ మాదిగ జొన్నలగడ్డ రామకృష్ణ మాదిగ కృష్ణ వెంకటేశ్వర్లు తెలిపారు.

# రైతులను దగా చేసిన కాంగ్రెస్ సర్కార్





(మొదటి పేజీ తరువాయి)



ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం చెప్తున్నాడని.. రైతుబంధు రైతు భరోసా మహిళలకు 2500 హామీ ఉద్యోగులకు నోటిఫికేషన్ లు లేవన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంటే డేంజర్ వ్యక్తి అని గొప్ప విద్యావంతుడైన రాకేష్ రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సమస్యలపై నిలదీస్తాడని అలాంటి వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని విమర్శించారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే వారినే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, భువనగిరి ఎంపీ అభ్యర్థి మల్లేష్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జడ్పిటిసి మాద ధనలక్ష్మి, మండల పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.











# నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తాం-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు విత్తన డీలర్లు విత్తన సరఫరా ఏజెన్సీలు విత్తన డిస్ట్రిబ్యూటర్ లతో కలెక్టర్ అవగాహన సమాయత్తపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు డీలర్లు ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ కాలం చెల్లిన విత్తనాలు ఎరువులు నిషేధిత పురుగు మందులు విక్రటించవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్ వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కృత్రిమంగా సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనాలు ఎరువులు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రశీదు తప్పకుండా ఇవ్వాలని రశీదులో రైతు పేరు ఏ విత్తన కంపెనీ తదితర అన్ని వివరాలు వ్రాయాలని రైతు నుండి సంతకం తీసుకోవాలని అన్నారు. విత్తనాల స్టాక్ షాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపాలని రిజిస్టర్లు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం విత్తనాలు పురుగు మందులు ఏవైనా నిల్వలు ఉంటే, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే బాధ్యత రైతులకు అట్టి విశ్వాసం కల్గించే వ్యవసాయ అధికారులదే నని ఆయన తెలిపారు. జిల్లాలో పత్తి విత్తనాల కొరత లేదని 5.25 లక్షల ప్యాకెట్లు అవసరం ఉండగా 5.60 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక బ్రాండ్ మంచిదని రైతుల్లో ప్రచారం చేయకూడదని రైతులకు మంచి సలహాలు ఇవ్వాలని విత్తనాలు ఎరువులు పురుగు మందుల వాడకంపై అవగాహన కల్గించాలని అన్నారు. లైసెన్స్ సస్పెండ్ అయిన వారు వేరే వారి పేరుపై లైసెన్స్ తీసుకొని షాపులు నడిపితే చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో విత్తనాల అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆయన తెలిపారు. కాటన్ బిజీ3 కి వెళ్ళొద్దని ఇట్టి రకాన్ని దేశంలో నిషేధించారని రైతులు మోసపోకుండా చూడాలన్నారు. నెల రోజుల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతులు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల విషయంలో జిల్లాలో గత 10 సంవత్సరాల్లో 50 కేసులు నమోదైనట్లు తెలిపారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని ఇటువంటి వారి సమాచారం అందించాలని అన్నారు. విత్తన డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు. నకిలీ విత్తనాలతో రైతులకు ఆర్థికంగా శ్రమ పరంగా ఎంతో ప్రభావం చూపుతుందని ఇది వారి కుటుంబంలో ఎన్నో సమస్యలు తెస్తుందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ సీడ్స్ కార్పొరేషన్ ఆర్ఎం ఎన్ భిక్షం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు విత్తన డీలర్లు డిస్ట్రిబ్యూటర్ లు ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.



# గులాబి అసత్య ప్రచారాలను నమ్మొద్దు





**యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసిన పార్టీ బిఆర్ఎస్**

**ఇంటికొక ఉద్యోగం ఇస్తా అని చెప్పి యువతను మోసం చేసిన బిఆర్ఎస్**

**తెలంగాణ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తల్లి సోనియమ్మ**

**ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను సైతం భర్తీ చేయకుండా యువత భవిష్యత్తు నాశనం చేసిన పార్టీ బిఆర్ఎస్**

**మంత్రి సీతక్క**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి పట్టుమని ఆరునెలలు కాకుండానే కావాలని నేడు కాంగ్రెస్ పార్టీ మీద బి.ఆర్.ఎస్.పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ములుగు మండలం, ఇంచర్లలో జరిగిన సభలో మంత్రి ప్రశంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు 500 రూపాయల బోనస్ పథకాలు ప్రవేశ పెట్టిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికల తరువాత ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తుందని అన్నారు. ఇప్పటికే ఎన్నో మెగా డి.ఎస్.సి లాంటి ప్రకటనలు ఇచ్చారని, అలాగే శాశ్వత పద్ధతిన ఉద్యోగ భర్తీ చేపట్టి, గత పదేండ్ల దుర్మార్గుల పాలన నుండి తెలంగాణ విముక్తిని చేపడుతుందని అన్నారు. అధికారం కోల్పోయిన బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అలాంటి పార్టీపై కావాలని కొందరు అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గం అని అన్నారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాల అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని, మల్లన్న కూడా పోరాట పటిమ కలిగిన వ్యక్తి అని, దొరల అహంకార పూరిత ధోరణిపై తిరుగుబాటు జెండా ఎగరేసిన వ్యక్తి అని, బి.ఆర్.ఎస్. పార్టీ అన్యాయాలను, అక్రమాలను బయటికి తీసిన ప్రజా గొంతుక అని, అలాంటి వ్యక్తిని పట్టభద్రులు అందరూ మే 27 న రెండవ నెంబర్ యందు హస్తం గుర్తుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఇంట్లో చోరీ 16 తులాల బంగారం అపహరణ



**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 24**

మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్నోజిగూడలో తాజ్ హొటల్ పక్కన ఓ ఇంట్లో దొంగతనం చేసిన వైనం శుక్రవారం తెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం 16 తులాల బంగారం 1,40,000 నగదు 35 తులాల వెండి దొంగతనం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కల కష్టం చేసి పిల్లల కోసం ఒక్కో రూపాయి కూడబెట్టుకున్నామని కన్నీరు మున్నీరుగా విలపించిన, బిజిలి తిరుపతి, బిజిలి సరిత మరియు ఇద్దరు కుమారులు ఒక కుమార్తెతో రుద్రవల్లి పోచంపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కూలి పనుల నిమిత్తమై అన్నాజీగూడలో ఓ ఇంటిలో ఉంటున్న ఇంటికి తాళం వేసి తన గ్రామం వెళ్లొచ్చి చూసేసరికి ఇంటి తాళం తీసి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని, బాధితులను వివరాలు అడిగి తెలుసుకుని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి గెలుపు కృషి చేయాలి ..జెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాస్కర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమందర్ రెడ్డి గెలుపు కోసం స్థానిక మార్కొండేయ ఫంక్షన్ హాల్లో పద్మశాలి మేధావులు, విద్యావంతులు, గ్రాడ్యుయెట్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆలే భాస్కర్ మాట్లాడుతూ గుజ్జుల ప్రేమందరరెడ్డి విద్యార్థి దశ నుండి ఏబీవీపీలో పని చేసి విద్యార్థి, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నిబద్ధత కలిగిన నాయకులు నిరుద్యోగ, ఉద్యోగుల, గ్రాడ్యుయేట్ ల తరపున శాసనమండలిలో గళం ఎత్తడానికి 27న జరిగే ఎన్నికలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే మిగతా పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ దోపిడీ, బ్లాక్మెయిల్ చేసి ప్రజలను ఉద్యోగులను బెదిరించి డబ్బులు దండుకునే బిఆర్ఎస్ ఉనికి కోల్పోయిన పార్టీ వారి వల్ల



ఎవరికీ ప్రయోజనం లేదన్నారు. జాతీయ పార్టీ అండతో ప్రజా క్షేత్రంలో పోరాటం చేసి హక్కుల సాధనకోసం ఉద్యమించే బీజేపీకి అండగా ఉండాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి,పోపా అధ్యక్షులు క్యామా వెంకటేశ్వర్లు, యామిని వెంకటేశ్వర్లు, జెల్లా శ్రీనివాస్, సోమలింగం, బీజేపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతరెడ్డి, చిలుకూరి శ్యామ్, నాగిరెడ్డి, పురుషోత్తం రెడ్డి బంటు సైదులు, కోడి లక్ష్మయ్య, అనిల్, సతీష్, రవీలు పాల్గొన్నారు.

# నిజాయితీ గల తీన్మార్ మల్లన్న ను గెలిపిద్దాం ...ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలకై వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నిజాయితీ గల వ్యక్తి తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నుండి మీ ముందుకు వస్తున్నాడనీ పట్టభద్రుల అందరూ ఆశీర్వధించి గెలిపించు కోవాలన్నారు.కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

**వేములపల్లి అక్షిత న్యూస్ :**

ఈనెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి బలపర్చిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి వేములపల్లి మండల అధ్యక్షులు చిర్ర సాంబమూర్తి యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి,కోరారు.శుక్రవారం బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించి బిజెపి అభ్యర్థి ని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అనేక పార్టీలు మారి అనేకమందిని బ్లాక్ మెయిల్ చేసి నిరుద్యోగుల్ని మోసం చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాలు చేసిన ప్రేమేందర్ రెడ్డిని గెలిపించి ప్రశ్నించే గొంతును కౌన్సిల్లోకి పంపాలన్నారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ యాదవ్, కర్ర దామోదర్ రెడ్డి, పందిరి భాగ్యమ్మ, చిర్ర లక్ష్మి, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువత తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలి

## ఎన్నికల కోడ్ తరువాత నోటిఫికేషన్‌ల విడుదల

## స్వంత ఖర్చులతో వంద కుర్చీలు, రీడింగ్ ప్యాడ్‌లు అందజేస్తామని హామీ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని కోరుతూ జిల్లా గ్రంథాలయం నందు పోటి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతను కలిసిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎన్నికల కోడ్ తరువాత మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా తాము కుర్చీలు, ప్యాడ్ లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని నిరుద్యోగ మహిళలు తెలియజేశారు. వెంటనే స్పందించిన దామన్న వంద కుర్చీలు, ప్యాడ్ లు తన స్వంత ఖర్చులతో కొనుగోలు చేసి గ్రంథాలయంలో పోటి పరిక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు వెంటనే అందజేస్తానని రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రకటించారు. స్థానిక దుకాణదారులతో మాట్లాడి గ్రంథాలయానికి కుర్చీలు వెంటనే సరఫరా చేయాలని చెప్పడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తాను పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ వరకు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి నని, అమెరికా లో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ లో ఉన్నతమైన స్థాయి లో పనిచేసిన తాను సూర్యాపేట లో యువత కోసం నియోజకవర్గం లో అందుబాటులో వున్నానని చెప్పారు. గ్రంథాలయంలో సమస్యలు వుంటె తనకు తెలియజేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు నిరుద్యోగ యువత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుల రాకేష్ రెడ్డిని గెలిపిద్దాం... మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లా పరిది లో ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ లలో ముఖ్య కార్యకర్తలు,పట్ట భద్రులతో తో సమావేశంకు ముఖ్య అతిధిలుగా వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ హాజరై పట్టభద్రులకు దిశా నిర్దేశం చేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి కి మద్దతుగా ఓటు వేయాలని,ఇతర పట్ట భద్రులతో ఓటు వేసి గెలుపుకోసం కృషి చేయాలనీ కోరినారు. ఈ కార్యక్రమం లో పట్టభద్రులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**చిన్నకోదూరు అక్షిత న్యూస్ :**

సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం మాచాపూర్ గ్రామంలో గుర్తు తెలియని జంతువులు దాడి చేసి 65 గొర్రెలను చంపిన సంఘటన చోటుచేసుకుంది. రైతు పున్నం మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజు వారీగా 22వ తేది నాడు తన గొర్రెలను గొర్రెల షెడ్డులో తోలి ఇంటికి వచ్చాడు. రాత్రి ఒంటి గంట సమయంలో వర్షం పడటంతో వడ్లు తడుస్తాయని బావి వద్దకు వెళ్లి వడ్లపై టార్పాలిన్లు కప్పి వచ్చానన్నారు. ఆ సమయంలో ఏ సంఘటన జరగలేదన్నారు. ఉదయం 4 గంటల సమయంలో గొర్రెల షెడ్డు వద్దకు పోయేసరికి గుర్తుతెలియని జంతువు మందలో నుంచి పారిపోయిందన్నారు. సంఘటన స్థలానికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇక్రముద్దీన్. సెక్షన్ ఆఫీసర్ బుచ్చయ్య, బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ చేరుకొని జంతువు కాలి గుర్తులు పరిశీలించారు. పూర్తి స్థాయిలో కాలి గుర్తులు కనిపించడం లేదన్నారు. హైన, తోడేలు దాడి చేసి ఉండవచ్చని తెలిపారు. గురువారం రాత్రి పరిసర ప్రాంతాల్లో బోను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. పశు వైద్యాధికారి మంజుల మాట్లాడుతూ.. 65 గోర్లు మృతిచెందాయని, మరో 20 గోర్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని తెలిపారు. గాయపడిన గొర్లకు చికిత్స నిర్వహిస్తున్నామన్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, అక్కడికి చేరుకొని బాధితుడికి మనోధైర్యం కల్పించాడు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత అధికారుల తో మాట్లాడడం జరిగింది. అంతేకాకుండా ఇంచార్జ్ మంత్రి వర్యులు కొండా సురేఖ గారి తో మాట్లాడి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి పరిహారం అందే విధంగా చూస్తామన్నారు ఈ కార్యక్రమం లో ఉప అధ్యక్షులు సందబోయిన పర్షరం, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, సీనియర్ నాయకులు పొన్నాల రాజేష్, గుండు వెంకట్ పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ మన బాధ్యత.

## నర్సరీలలో అన్ని రకాల మొక్కలు పెంచాలి.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మొక్కల సంరక్షణ మన బాధ్యతని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ లో వాటర్ డే సందర్భంగా ఇరువైపులా నాటిన మొక్కలకు అదనపు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంకతో కలసి నీరు పోసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెట్ల వలన వాతావరణం సమతులయంగా ఉంటుందని, వర్షాలు ఎక్కువగా పడే అవకాశాలు ఉంటాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటి సంరక్షణ కూడా తీసుకోవాలని అన్నారు. వేసవి దృష్ట్యా మొక్కలు చనిపోకుండా రెండు పూటలు నీరు అందించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. తదుపరి బిబిగూడెం లో గల పట్టణ నర్సరీని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నర్సరీలో అన్ని రకాల మొక్కలు పెంచాలని ఎండలు దృష్ట్యా మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నర్సరీలో గల మొక్కల వివరాలు తెలుసుకొని మరికొన్ని మొక్కల ప్రతిపాదనలు పంపాలని అలాగే ఇప్పటికే 60 వేల ఫ్రూట్ బేరింగ్ మొక్కలను తమిళనాడు నుండి తెప్పించడం జరిగిందని తెలిపారు. నర్సరీలలో పనిచేస్తున్న కూలీల చెల్లింపులపై పై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల కొత్త అధ్యక్షురాలుగా షేక్ సైదాభి ఏకగ్రీవంగా ఎన్నిక

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షులు ఎన్నికలో భాగంగా శుక్రవారం రోజున గరిడేపల్లి మండలం ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ మీటింగ్ స్థానిక మండల హెడ్ క్వార్టర్స్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘానికి కొత్త అధ్యక్షులని ఎన్నుకోవడం జరిగింది, ఫిల్డ్ అసిస్టెంట్ గరిడేపల్లి మండల అధ్యక్షురాలుగా షేక్ సైదాబీ రంజాన్ ని, ఉపాధ్యక్షులుగా కే గోపినాథ్, సర్వారం గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్ మాతంగి స్వామిదాస్, కార్యదర్శిగా అప్పన్నపేట గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్ బచ్చలకూరి సతీష్ బాబు, సహాయ కార్యదర్శిగా బి పున్నం, కోశాధికారిగా టి ధనలక్ష్మీ మొదలైన ఫీల్డ్ అసిస్టెంట్లను గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ తరపున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని ఈ ఎన్నికకు సహకరించిన గరిడేపల్లి మండల ఎంపిడిఓ కె వనజ కి, అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి (ఏపీఓ) రాయికింది సురేష్ గౌడ్ కీ, ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఎన్నికైన కమిటీ సభ్యులకు ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ సంఘ నూతన అధ్యక్షురాలు షేక్ సైదాభి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎన్ ఆర్ ఈ జీ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి: బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరీ రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం బీసీ ఐక్యవేదిక శేరిలింగంపల్లి కార్యాలయంలో శుక్రవారం జరిగింది. బీసీ ఐక్యవేదిక ఎజెండా ...బీసీ కులాల జనగణన కులాల వారీగా జరిపించాలని వెంటనే బీసీ కులాల జనాభా డిక్లరేషన్ చేయాలని కోరడం జరిగింది -ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర లోకల్ బాడీ ఎన్నికలు గ్రామ వార్డు సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పిటిసి మరియు ఎంపీపీ జిల్లా పరిషత్ చైర్మన్ మున్సిపల్ వార్డు మెంబర్లు మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్స్ అన్నింటి లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి కోరడం తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయమే ఏకైక ఎజెండాగా అధికారమే అంతిమ లక్ష్యంగా మా పోరాటం కొనసాగుతుందని ఐక్యవేదిక ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. విద్య వైద్యం తో పాటు అన్ని విధాల బీసీలకు సమన్యాయం జరగాలని ప్రభుత్వానికి మెమూరండం సమర్పిం చడము ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా బీసీల జనగణన పూర్తి అయ్యేవరకు సర్పంచ్ల గాని లోకల్ బాడీస్ ఎన్నికలు జరగనివ్వమని ఈ పత్రికా విలేకరుల ద్వారా ప్రభుత్వానికి మరియు ఎలక్షన్ కమిషన్కు మెమో సమర్పించడం సామాజిక న్యాయమే ఏకైక ఎజెండా మేమెంతో మాకు అంత 50% రిజర్వేషన్స్ స్థానిక సంస్థ ఎన్నికలలో అన్నింటిలొ మాకు కేటాయించాలని మేము కోరుతున్నాం. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ హాజరై పత్రికా విలేకరుల ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. లోకల్ బాడీ ఎలక్షన్స్ రాష్ట్ర పరిధిలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీ జెడ్పీటీసీ మున్సిపల్ కార్పొరేషన్ ఏ ఎలక్షన్ లో అయినా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్కు కోరారు. అంతవరకు ఎలక్షన్లు మేము జరగనివ్వం చందానగర్ లో మొదట మేము ధర్నా చేసిన తర్వాత ఇందిరాపార్క్ లో కూడా ధర్నా చౌక్ వద్ద ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో మేము ధర్నా చేయటానికి సిద్ధంగా ఉన్నాము అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ఐక్యవేదిక సమావేశంలో తీర్మానం చేయడం ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్కు తెలియజేయడం జరుగుతుంది. విద్య వైద్యం మరియు తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న సంక్షేమ ఫలాల్లో కూడా 50% బీసీలకు అందాలని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా ధర్నా నిర్వహించి ప్రధానమంత్రికి రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించడానికి సిద్ధంగా ఉన్నాం. చట్టసభల్లోను 50 శాతం బీసీలకు రిజర్వ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బీసీల్లో పేదలు ఆకలితో ఆల్మోస్ట్ పల్లె ప్రాంతాల్లో ఘోరమైన బతుకు తో బ్రతుకుచున్నారు. స్వర్ణకార కార్మికులు, సన్న కారురైతులు గ్రామాల్లో 60 శాతానికి పైగా బీసీలే మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఏకమై అధికారం కైవసం చేసుకుంటామని ఈ పోరాటంలో బీసీలందరూ ఐకమత్యంతో పోరాటానికి సిద్ధంగా ఉం డాలని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. పత్రికా విలేకరుల సమావేశంలోశేరీ లింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ తమ సందేశంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు ఏకధాటిగా పోరాడుదాం అని చెప్పారు. ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ పోరాటంలో బేరి రామచందర్ యాదవ్ గారికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. యువజన విభాగం అధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ పోరాటమే ఏకైక మార్గం అని కార్యక్రమాన్ని రూపొందించాలని, అడుక్కుంటే అధికారం మనకు ఎవ్వరు ఇవ్వరని పేర్కొన్నారు. యూనివర్సిటీ బీసీ అధ్యక్షులు నరసింహ మరియు లింగంపల్లి అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్ గొల్ల కురుమల అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ మరియు స్టూడెంట్స్ చైర్మన్ శ్రీరామ్ తమ ప్రసంగంలో అందరు కూడా పోరాటంలో తమ మద్దతు తెలియజేస్తూ ఆర్ కృష్ణయ్య, బేరి రామచంద్ర యాదవ్ కు అండగా ఉంటామని తెలపడం జరిగింది. ఇకముందు అధికారమే లక్ష్యంగా పోరాటం సాగిస్తూ బీసీలను ఏకం చేస్తూ మన ఓటు మనకు అధికార సాధనే అంతిమ లక్ష్యం. అధికారముతో మన సమస్యలన్నీ తీరుతాయని భావిస్తూ సామాజిక న్యాయమే పరమ విధిగా ముందుకు వెళ్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తూ గ్రామాల నుంచి మండలం జిల్లా




వరకు ధర్నాలు ఎమ్మార్వో కలెక్టర్లకు మెమొ సమర్పించడం ఆగస్టు ఫస్ట్ నుంచి చేస్తామని దానికోసం కార్యచరణ కమిటీ ఒకటి ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.మీ అభిప్రాయాలను మీయొక్క సలహాలను ఆ కమిటీకి సూచిస్తూ నిర్వహించాలని కార్యచరణ 11మంది సభ్యులతో యాక్షన్ ప్లాన్ మరియు కార్యచరణ ప్రణాళిక బద్ధంగా చట్టబద్ధంగా ఉద్యమం ముందుకు సాగాలని ఆర్కే సాయన్న పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బేరి రామచందర్ యాదవ్ ముఖ్య అతిథిగా ఆర్కే సాయన్న బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేష్ అడ్వకేట్ మధుయాదవ్ వనపర్తి జిల్లా గొర్ల కాపరి అధ్యక్షులు కుమార్ యాదవ్ యువజన సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్ లింగంపల్లి యాదవ్ సంఘం ఉపాధ్యక్షులు జేఏసీ స్టూడెంట్స్ చైర్మన్ లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ పెద్దలందరూ పాల్గొని మద్దతు తెలిపారు.బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి ఆఖరుగా బి. కృష్ణ మాట్లాడుతూ కార్యచరణ ప్రణాళిక చైర్మన్ ఆర్కె సాయన్న వైస్ చైర్మన్ బి కృష్ణ 9 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇకముందు ఏ పోరాట ఉద్యమం కూడా చర్చించి లోపాలను సవరిస్తూ ఆర్ కృష్ణయ్య కి భేరి రామచందర్ యాదవ్ గ్రామస్థాయి నుండి రాజధాని పట్టణం హైదరాబాద్ వరకు పోరాటమే ఉంటుందని బీసీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఐకమత్యంతో ముందుకు వెళ్దాం అని పిలుపునిచ్చారు. వందన సమర్పణ తో పత్రికా విలేకరుల సమావేశం విజయవంతం చేయడం జరిగింది.



# పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ వరంగల్ సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ఈ నెల 27వ తారీఖున నల్లగొండ, వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో (వరంగల్, హనుమకొండ, జనగామ )144 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ ప్రకటనలో తెలియజేసారు.వరంగల్ ఖమ్మం పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరి ధిలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఈ నెల 27 తేది ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ సభలు,ర్యాలీలు నిషేధం ఉంటుందని. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూడరాదని పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని సూచించారు. కావున కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# ఘనంగా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి వివాహ దినోత్సవ వేడుకలు

**చేర్యాల,మే 24 అక్షిత ప్రతినిధి:**

జనగామ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా, శుక్రవారం చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాలు చిరంజీవులు, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పొర్పాటకం లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ముత్యాల తార యాదగిరి, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి లీల సంజీవులు, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, మాజీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మరియు నాయకులు ఆడెపు చంద్రయ్య, పుర్మ ఆగం రెడ్డి, దాసరి శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, జిల్లా రాజేశం, భూమని బాలరాజు, బోయిని రాజు, ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# అవకాశవాద రాజకీయాల వైపు అందరి చూపు

## -ప్రతి పక్షంలో ఉండటమే శాపంగా భావిస్తున్న నేతలు
## -ఏపార్టీలో చూసినా ఆ నాయకులే......
## బిత్తరపోతున్న ప్రజలు
## -సామాజిక వేత్త లోడిగ వెంకన్న యాదవ్ (పాలేరు)

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాతియుగంనుండి రాకెట్ యుగంలోకి కాలం పయనిస్తుంటే ప్రజాస్వామ్య రాజకీయాలు అధః పాతాళానికి తొక్క పడుతున్నాయి. నీతి నియయమాలు లేకుండా అధికారమే పరమావధిగా నాయకులు రాజకీయ వెంపర్లాటకు తెగబడుతున్నారు.అదిలేకుంటే నేను బ్రతకలేను అని విలవిల లాడిపోతున్నారు రాజకీయ నేతలు.భావితరాలు వీరిని చూసి సిగ్గు తో తలదించుకొనేలా ప్రజాస్వామ్య రాజకీయాలు బీటలు బారుతున్నాయి.రాజకీయాలో గెలుపు ఓటములు సహజం అని భావించకుండ అధికారం లేకుంటే నేను బతకలేను అని నేతలు భావిస్తున్నారు. కాని ఈ నేతల రాజకీయాలు తోలు బొమ్మల ఆటలుగా రాజకీయ వీది నాటకాలుగా నాయకులు చేస్తుంటే ఓటుకు నోటు తీసుకొని ప్రజలు చిత్రంలా చూస్తున్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు నేతలు పార్టీలు మారుతున్నాము అని చెపుతున్నప్పటికి నేతలు మారినంతగా ప్రజలు పార్టీలు మారటంలేదు.ఏ పార్టీలో చూసినా ఆనాయకులే కనబడుతున్నారు.గెలిచినపార్టీయే నా పార్టీ అన్నట్టుగా ఉంది నేతల తీరు. ఎవరిది ఏపార్టీనో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు అర్థం కావడం లేదు.అసలు నాయకులు కార్యకర్తలు పార్టీలు ఎందుకు మారుతున్నారు వారు ఏపార్టీలో ఉన్నారు.ఉంటే ప్రజలకు మనపై ఉన్న భాద్యత ఏమిటి మన రాజకీయ ప్రజాస్వామ్య పాత్ర ఏమేరకు అవరం ఉంది ప్రజలద్వార రాజకీయ పార్టీ లో మనకు పని ఏమిటి అన్నది లేకుండ ఎంచుకున్న పార్టీలో ఉండకుండా రాజకీయ విలువలు గాలికి వదిలేదిసి పార్టీ లు మారుతున్న వైనం రాజకీయ రోత పుట్టిస్తుంది. ప్రజలు ఏమను కొంటారో అన్నది విస్మరించి నేతలు రాజకీయ విలువలు తుంగలోతొక్కి పార్టీల వెంట తిరుగుతున్నారు.పార్టీమారడం అవసరమా ? మారి నేను ఏమిఉద్ధరిస్తా ?ముందు నా కుటుంబ బాద్య ఏమేరకు ఉంది ? నా కుటుంబానికి నేను ఏమేరకు బాద్యత నిర్వర్తింగలిగాను? ఒక్కసారి ఆలోచించి ఆతర్వాత నాకు ఉన్న సమయం ఎంత ? నేను ఏమేరకు ప్రజలకురాజకీయ సేవచేయగలను ఏ పార్టీ ని ఎంచుకొంటే నేను ప్రజలకు సందాన కర్తగా ఉండగలను అని ఒకసారి ఆలోచించుకొంటే తాను ఉండాలిసిన రాజకీయ పార్టీ ఆనేతకు కార్యకర్తకు అర్ధం అవుతుంది. అదేది లేకుండా నిమిషం ఆలోచించకుండా పార్టీ లు మారడం నేతలకు ఫ్యాషన్ గా మారిపోయింది.ఓడినా గెలిచినా ప్రజాస్వామ్యం లో ప్రజల గొంతుకై ప్రజల కొరకు ప్రజలతరుపున ప్రజా ప్రయోజనాల కొరకు పనిచేయాల్సిన నేతలు స్వప్ర యోజనాల కొరకు పార్టీలు మారుతున్నారు అనే భావన ప్రజల్లో బలంగా ఉంది. వారి సొంత స్వలాభం కోసం రాజకీయాలు చేస్తున్నారు. వారు ఏమి ఆశించకుండా పదవిలోకి రావాలని అనుకొంటున్నారా అనే ప్రశ్న ప్రజల్లో అనుమానాలు కలిగేలా రాజకీయ నేతలు ప్రజలకు అవకాశం కల్పించారు.అందుకే మాకేమి ఇస్తావ్ అనే ప్రశ్నలతో ఓటును నోటుకు బలిచేస్తున్నారు ప్రజలు.ఇది హేయమైన చర్యగా ఖడించాల్సిన రాజకీయ నాయకులే ముందు గా ఓట్లకు నోట్లతో బేరంపెట్టి నేను ఎక్కడ ఓడిపోతానో అన్నభయంతో ఓటు కు రేటునుపెంచి ఓట్ల సంతగా మార్చేశారు రాజకీయ నేతలు. డబ్బు తో పదవి కొనాలని నాయకులు భావిస్తే ఓటు ను తెగనమ్మడానికి సిద్ధపడ్డారు ప్రజలు.మద్యలో సంధాన కర్తలుగా మిగిలిపోయారు. కార్యకర్తలు ఇది భౌషత్ ప్రజాస్వామ్య రాజకీయాలకు గొడ్డలి పెట్టుగా మారనున్నాయి అనడంలో ఏలాంటి సందేహాలు అక్కరలేదు.డబ్బుంటే పదవి సంపాదించవచ్చు అలాంటప్పుడు ఏపార్టీ అయితే నేమి సీటిచ్చిన రాజకీయ పార్టీలోకి పార్టీ మారదాము అని నేతలు భావిస్తున్నారు. వారికి విధేయులైన ద్వితీయ శ్రేణి నాయకులు కొందరు మండల నియోజకవర్గ స్థాయి పదవులు జిల్లా స్థాయి పదవులు నాయకులు పంచే ఎన్నికల ఖర్చు లో చేతివాటం కొరకు కొందరు పార్టీలు మారి రాజకీయ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ఈరాజకీయ తంతులో రాజకీయ ప్రజాస్వామ్యాన్ని రాజకీయ విలువలను కాపాడాల్సింది ఎవరు? ప్రజా అవసరాలకు ప్రజల ప్రాథమిక చర్యలకు ప్రజా గొంతుకై వినిపించే ప్రజా ప్రతినిధులు ఎవరు? ఓటును నోటుతో పదవిని సంతలో బేరమాడి కొన్న నేతకుప్రజా అవసరం పట్టిఉంటుందా ? తాను పట్టించుకొనేఅవరం ఏమేరకు ఉంది? తనడబ్బునుతాను రాబట్టుకోడానికి అధికార పార్టీకి మారితే తప్పేమిటి? నేతల వెంట తిరిగి తన సమయాన్ని మీ ఓటుకు నోటు కొరకు పనిచేసిన వాడు రేపు మీ వెంట ఉండాల్సిన అవసరం ఏమిటి ?ఈ రాజకీయ కుప్పిగంతులకు కారణం ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం ప్రజలే.....చైతన్య వంతులైన ప్రజలు మేధావులు విద్యావంతులు ప్రజా సంఘాలు కవులు కళాకారులు నిజమైన కమ్యూనిస్టులు మేలుకొని రాజకీయ ప్రక్షాళన కు ప్రజాస్వామ్య పరిరక్షణ కు నడుము బిగించాలిసిన అవసరం ఆసన్నమైంది. ఓటుకు నోటు తో కాకుండా ప్రజాగొంతుకైన విద్యావంతులను ప్రజా ప్రతినిధులని ఎన్నుకొని రాజకీయ అవసరాలకొరకు పార్టీ మారే రాజకీయ నేతలను నిలదీసిన నాడు రాజకీయ ప్రజాస్వామ్యం విలువలతో బ్రతికి బట్టకడుతుంది. ఎన్నుకొన్న ప్రజల తీర్పును కాలరాసి ప్రజల అభీష్టంనకు వెతిరేకంగా పార్టీమారాలి అంటే రాజకీయ నేతల్లో వణుకు పుట్టాలి.ఒక నూతన రాజకీయ మార్పుకు ప్రజావిప్లవం రావల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా ప్రజల్లో ఈ రాజకీయ మార్పు కు నాంది పలకాలని ఆశిద్దాం.



# గడువు లోగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం హనుమకొండ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఇంజనీరింగ్ సంబంధిత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హన్మకొండ పరిధి కుమార్ పల్లి లో గల ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, ఉన్నత పాఠశాల తో పాటు అప్పర్ ప్రైమరీ స్కూల్ మచిలీ బజార్, ఉజిలిబేస్ లోని గవర్నమెంట్ హై స్కూల్ (టీపీటీ), ఉర్దూ మీడియం పాఠశాల లష్కర్ బజార్ లో గల ప్రభుత్వ అభ్యసన పాఠశాల , హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో గల ప్రభుత్వ పాఠశాల ల్లో కొనసాగుతున్న ఇంజనీరింగ్ సంబంధిత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కుమార్ పల్లి పాఠశాలలో ఇంజనీరింగ్ పనులు పూర్తయిన వెంటనే శానిటేషన్ సిబ్బంది చే పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకో వాలని, ప్రభుత్వం అభ్యసన పాఠశాలలో పెయింటిం గ్ వేయడానికి అంచనాలు రూపొందించాలని, పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న మైనర్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పనులు పూర్తయిన ప్రాంతాలలో పనులను రికార్డులు చేయాలని ఆయా పాఠశాలలో పూర్తయిన పనుల సంబంధించిన పనుల వివరాలను తనకు అందజేయాలని కమిషనర్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో బల్దియా ఈ ఈ రాజయ్య డీఈలు రవికుమార్ సంతోష్ బాబు ఏఈలు హరికుమార్ మేనక రాగి శ్రీకాంత్ సరిత తోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లు సునీత రమాదేవి వాణి ప్రధానోపాధ్యాయులు జ్యోతి శైలజ సరళ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా తోటి అధ్యాపకుడు కోడిరెక్క ఉమా శంకర్‌కే మా మద్దతు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో తెలంగాణ ఉద్యమకారుడు మా తోటి ప్రైవేట్ అధ్యాపకుడు కోడిరెక్క ఉమా శంకర్ కే మా మద్దతు ఉంటుందని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వంకుడోత్ రాంబాబు తెలిపారు. గత 14 సంవత్సరాలుగా ప్రైవేట్ అధ్యాపకుడిగా పనిచేస్తూ ప్రైవేట్ ఉద్యోగుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా అతనికే ఓటు వేసి గెలిపించాలని ప్రైవేట్ అధ్యాపకులను కోరారు. పట్టభద్రులు అందరూ సీరియల్ నంబర్ 23 పై అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేసి ఉమాశంకర్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# తీన్మార్ మల్లన్నకు పీఆర్టీయూ మద్దతు

## -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వానికి తమ సంఘం మద్దతు ప్రకటిస్తున్నట్లు పీఆర్టీయూ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఆగిపోయిన బదిలీలు పదోన్నతుల ప్రక్రియను కొనసాగించేందుకు ముఖ్య మంత్రి తమకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. 317 జీవో బాధితుల సమస్య పరిష్కారానికి పెండింగ్ బిల్లుల డిఎ ల విడుదల కు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పై ఇప్పటికీ 7 సార్లు ముఖ్యమంత్రి తో చర్చించామని సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శులు బీరెల్లి కమలాకర్ రావు ఆర్ రంగారావు సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు సంఘం జిల్లా నాయకులు డి వేంకటేశ్వరరావు తాళ్లూరి చంద్రశేఖర రావు సైదయ్య రాయల నరసింహారావు వెంకట నరసయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రవాణా సౌకర్యానికి ఇబ్బందులు కలిగిస్తున్న దుకాణాలను తొలగించాలని వినతి

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

విజయవాడ నేషనల్ హైవే, చింతలకుంట దర్గా, అండర్ పాస్ రోడ్డు సమీపంలో ఉన్న పలు దుకాణాలు రోడ్ ఎన్ క్రోచ్ అయ్యి సరస్వతి కాలనీ మీదుగా పోయేటటువంటి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిని తొలగించాలని కాస్మోపాలిటన్ కాలనీలోని కార్యాలయంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డికి శ్రీ సరస్వతి నగర్ కాలనీ సంక్షేమ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సరస్వతి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి, రామ కిషన్, నాగేశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న విజయానికి అందరూ కృషి చేయాలి

గరిడేపల్లి అక్షిత న్యూస్.

ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన తీన్మార్ మల్లన్న విజయానికి అందరూ కృషి చేయాలని గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి కార్యకర్తలను కోరినారు. శుక్రవారం రోజు పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యం కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ను ప్రతి ఓటరు ఇంటికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా వెళ్లి ఓటర్ ను అభ్యర్థించాలని కోరినాడు. ప్రతి ఓటరుకు కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఈనెల 27వ తారీకు రోజు జరిగే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ పై క్రమ సంఖ్య 2 తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా అభ్యర్థించాలని కోరినారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు ఎదుట రైతుల ఆవేదన

## -రైతు సమస్యలపై అధికారికి ఫోన్

## -కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది

## -నూతనకల్ వద్ద రైతులతో హరీష్ రావు, నామ నాగేశ్వరరావు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నూతనకల్ వద్ద మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు లను రైతులు కలిసితమ గోడు వెళ్లబోసు కున్నారు. వారు సత్తుపల్లి వెళ్లి వస్తుండగా నూతనకల్ వద్ద ఆపి వారికి తమ సమస్యలు వివరించి ఆవేదన వ్యక్తంచేశారు. అనేక సమస్యలతో సతమతమవుతున్నా ఈ ప్రభుత్వంలో పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతవరకు జీనుగు వరి తదితర విత్తనాలు అందు బాటులో లేవని కళ్యాణ్ లక్ష్మి రావడంలేదని దొడ్డు వడ్లను కొనుగోలు చేయడం లేదని ఏకరువు పెట్టారు. సాగర్ నీరు కూడా రాకపోవడంతో పంటలు ఎండిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హరీష్ రావు స్పందించి సంబంధిత అధికారికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. దొడ్డు వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ఆయన ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు. రైతులకు కేసిఆర్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అండగా నిలిచిందని పండిన పంటనంతా దాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. డబ్బును కూడా సత్వరమే వారి ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా చెప్పారు. విత్తనాల కొరత లేకుండా ముందస్తుగానే ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నామని చెప్పారు. ఎప్పటికప్పుడు సాగునీటిని విడుదల చేసి పంటలు ఎండిపోకుండా కాపాడామని గా హరీష్ రావు రైతులతో అన్నారు. ఏ సమస్య వచ్చినా రైతులకు అండగా ఉ ంటామని భయపడాల్సిన అవసరం లేదని హరీష్ రావు స్పష్టం చేశారు.

# సోనియా గాంధీ ఏ హోదా తెలంగాణకు వస్తుంది ఆమెను ఎలా పిలుస్తారు

## తెలంగాణ రాష్ట్రం మళ్ళీ పరాయి పాలనలోకి వెళ్ళింది.

## జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారు

## మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి రాష్ట్ర హక్కులు, నది జలాలను హరిస్తున్నారు. గోదావరిని కావేరికి తరలింపు తో మరో ఉద్యమం తప్పదనిపిస్తుంది. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్ట వశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చింది కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసింది బోనస్ ఇవ్వమంటే ఇస్తలేరు గత పథకాలు లేకపోతే ఉన్నవి కేసిఆర్ ఇచ్చినవి అమలు చేయాలనే పరిస్థితికి ప్రజలను తీసుకొచ్చారు కెసిఆర్ తొమ్మిదేళ్లుగా అద్భుతమైన విద్యుత్తును అందించారని దాన్ని కొనసాగించడంలో పూర్తిగా విఫలమ య్యారు సెల్ఫోన్ లైట్లతో ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేస్తున్నారని పత్రికల్లో వచ్చాయని అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు పదేళ్లుగా కేసీఆర్ నాయకత్వంలో అద్భుతంగా నిర్వహించుకున్న గురుకులల్లో ప్రస్తుతం విష ఆహారం తిని పిల్లలు చనిపోతున్న పట్టింపు లేదు హత్యలు కేసులతో ప్రభుత్వాన్ని నడుపుకుందామని చూస్తున్నారు బీ ఆర్ఎస్ పార్టీని వెళుతున్నారని మంత్రులు ఎవరు మాట్లాడిన కిషన్ రెడ్డి మాట్లాడిన ప్రజలు మాత్రం టిఆర్ఎస్ వైపు కేసీఆర్ వైపే చూస్తారు. దాడులు దౌర్జన్యాలు కేసులు పెట్టిన తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసిఆఅర్ కొరకే ఎదురు చూస్తూరులోక్సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో కొట్లాడుకున్నట్టు కొట్లాట మొదలవుతుంది. కాంగ్రెస్ పార్టీని బలహీనపడుతుంది, ఇవాళ మాట్లాడిన మంత్రులే రేపు ఏమి మాట్లాడతారో తెలంగాణ ప్రజలు చూస్తారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించండి

గరిడేపల్లి అక్షిత న్యూస్.

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో మరియు ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మెల్సీ పట్టభద్రులను ఏనుగుల రాకేష్ రెడ్డి కి ఓటు వేసి అత్యధికంగా మెజారిటీతో గెలిపించగలరని కోరారు. మండల కేంద్రంలోని ప్రముఖ నాయకులు హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకట రెడ్డి, గుగూలోతు కృష్ణ నాయక్ మండల అధ్యక్షులు, ప్రధాని సైదులు గరిడేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు, మాశెట్టి శ్రీహరి, నియోజకవర్గ నాయకులు, రాంసైదులు మండల అధికార ప్రతినిధి, కడప విశాఖ ఎంపీటీసీ, శోభన్ బాబు, భానోతు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు పెండెం వీరయ్య గౌడ్, పిడమర్తి అంజి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టరు, షేక్ రాజ్ మహమ్మద్, పెండెం వెంకటరాములు మండల ఉపాధ్యక్షులు పెండెం వినోద్ గ్రామ యూత్ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

